

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## మున్సిపాలిటీల్లో పక్కాగా వ్యర్థాల నిర్వహణ

- డ్రైనేజీలు, రోడ్లు, వీధి దీపాలను పర్యవేక్షించాలి
- వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి
- మున్సిపల్ కమిషనర్లతో వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ

5

# టీ.టీడీపీ అధ్యక్షునిపై కసరత్తు?

- పార్టీ జాతీయాధ్యక్షులు చంద్రబాబుతో నేతల భేటీ
- తెలంగాణలో పార్టీ కమిటీల నియామకంపై చర్చ
- త్వరలోనే 638 మండల, డివిజన్ కమిటీల నియామకం పూర్తికి నిర్ణయం



అమరావతి (చైతన్య రథం): తెలంగాణ తెలుగుదేశం నేతలతో పార్టీ జాతీయాధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణలోని వివిధ జిల్లాలనుంచి వచ్చిన నేతలు సుదీర్ఘ కాలం తరువాత సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుని ఎంపిక, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. ఇప్పటికే కసరత్తు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షునితోపాటు స్టేట్ కమిటీ నియమించాలన్న అంశంపైనా సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. తరువాత పార్లమెంట్ కమిటీలను నియమించాలని నిర్ణయించారు. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వం చేసినట్టు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తిచేసి నాయకత్వాన్ని అందిస్తే.... గ్రామస్థాయినుంచి జిల్లాస్థాయి వరకు పార్టీలో యాక్టివ్‌గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుని నియామకం ఆలస్యమయ్యేటట్లు ఉంటే... ఈలోపు ముఖ్య నాయకులతో కలిపి రాష్ట్రస్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న చంద్రబాబు... కమిటీల నియామకం పూర్తి చేసుకుని పార్టీ యాక్టివిటీ పెంచాలని సూచించారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇచ్చేవారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్‌గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్‌తోపాటు పలువురు హాజరయ్యారు.



## రామ్మూర్తి వర్ధంతికి హాజరైన ముఖ్యమంత్రి

### స్మృతివనం ప్రారంభించిన చంద్రబాబు

చంద్రగిరి (చైతన్య రథం): తన సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే దివంగత నారా రామ్మూర్తినాయుడు వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఉదయం హెలీకాప్టర్‌లో విజయవాడనుంచి ఏ.రంగంపేటకు చేరుకున్న చంద్రబాబు.. అక్కడి నుంచి వాహనంలో నారావారిపల్లెలోని స్వగృహానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి తన తల్లిదండ్రులు అమ్మనమ్మ, ఖర్జూరనాయుడులకు నివాళులర్పించారు. అనంతరం రామ్మూర్తినాయుడు ఘాట్‌వద్ద నివాళులర్పించి స్మృతివనం ప్రారంభించారు. స్మృతివనంనుంచి తిరిగి ఇంటికి నడుచుకుంటూ వెళ్తూ మార్గమధ్యలో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు.

### రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి లోకేష్



2

## చంద్రగిరిలో టీడీపీ నేత కుటుంబానికి మంత్రి లోకేష్ పరామర్శ

- పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు ఇంటికి వెళ్లిన మంత్రి
- చిత్రపటానికి పూలమాల వేసి నివాళి
- కుటుంబసభ్యులకు ఓదార్పు
- అండగా ఉంటామని హామీ

2





## నిత్య స్ఫూర్తి ప్రదాత వాల్మీకి

### జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

*అమరావతి (చైతన్య రథం): సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస సృష్టికర్త మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా సకల జనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'జ్ఞాన సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి. పరిస్థితుల ప్రభావం కారణంగా కిరాతకుడిగా వ్యవహరించినా.. తపస్సుతో మహనీయుడై ప్రపంచానికే జ్ఞానజ్యోతిని అందించిన కారుణ్యమూర్తి.*

*మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆచంద్రతారార్కం నిలిచివుండే మహర్షి వాల్మీకి కీర్తి ప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం" అని పేర్కొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు.*

## అబద్ధం, అవినీతి కలిస్తే జగన్‌రెడ్డి



- ఆయన కట్టుకథలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు
- గతం మరిచి మద్యంపై పిచ్చి ప్రేలాపనలు
- ఆయన హయాంలో కల్తీ మద్యానికి 30 వేల మంది బలి
- మెడికల్ కాలేజీలనూ అడ్డుకుంటున్న జగన్ రెడ్డి
- పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియదా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం

3

### మద్యంపై వైసీపీ నేతలు మాట్లాడటమా?

- దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది
- ఐదేళ్ల మద్యం స్కాం బయటపడుతుండడంతో డైవర్షన్ పాలిటిక్స్
- నిందితులను అరెస్టు చేసి, పార్టీ నుండి సస్పెండ్ చేశాం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

3

### కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ జగనే

- జే బ్రాండ్లను ప్రోత్సహించి వేల కోట్లు దోచేశారు
- నేడు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారు
- పథకాల అమలుపై చర్చకు సిద్ధమా?
- ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ ఛైర్మన్ పీతల సుజాత

5


లోపలి పేజీల్లో..

**జే బ్రాండ్లతో ప్రాణాలు తీసింది జగన్‌రెడ్డే**

- దోషులకు అండగా నిలిచిన క్రూరుడు
- కల్తీ మద్యానికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్
- గత ప్రభుత్వంలో నిందితులపై చర్యలు లేవు
- కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే విమర్శలా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

6

తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌తోనే..
**అంబేద్కర్ విగ్రహం ధ్వంసం**

- వైసీపీని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి
- ఆ పార్టీ నీచ సంస్కృతిని ఖండించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు

7

**కల్తీ లిక్కర్ డాన్ జగన్‌రెడ్డి**

- ఎన్ని జన్మలెత్తినా ఆ పాపాలు కడుక్కోలేడు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

7

## చంద్రగిరిలో టీడీపీ నేత కుటుంబానికి
# మంత్రి లోకేష్ పరామర్శ

- పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు ఇంటికి వెళ్లిన మంత్రి
- చిత్రపటానికి పూలమాల వేసి నివాళి
- కుటుంబసభ్యులకు ఓదార్పు ◆ అండగా ఉంటామని హామీ



చంద్రగిరి (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం గడ్డంవారిపల్లిలో ఇటీవల మృతిచెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబాన్ని మంగళవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి మండలం టీడీపీ అధ్యక్షుడిగా, ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్‌గా సుబ్రహ్మణ్యం నాయుడు విశేష సేవలందించారు. సుబ్రహ్మణ్యం నాయుడు నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అనంతరం సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి
## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్

నారావారిపల్లె (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో నిర్వహించిన దివంగత నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కుటుంబసభ్యులతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని తమ నివాసంలో బాబాయి రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతికి సంబంధించిన క్రతువులో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నారా, నందమూరి కుటుంబ సభ్యులతోపాటు పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటి సమాజానికి వాల్మీకి బోధనలు ఆచరణీయం
### - జయంతి సందర్భంగా మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): రామాయణ కావ్యంతో కుటుంబ జీవన విలువలను ప్రబోధించటంతో పాటు సమాజ శాంతికి బాటలు వేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. బోయ రత్నాకరుడు మహర్షి వాల్మీకిగా మారారన్నారు. నేటి సమాజానికి ఆయన బోధనలు ఆచరణీయం అని కొనియాడారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వారి సూక్తులను స్మరించుకుందామని పిలుపు ఇచ్చారు.

## భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి
### - సిరిమానోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కరుణతో రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## పైడితల్లి ఆమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ నా అదృష్టం
### - మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పైడితల్లి ఆమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. విజయనగరం పైడితల్లి అమ్మవారి శిరిమానోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రికి పూర్ణకుంభంతో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేదపండితులు చేత వేదాశీర్వచనం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆలయాల్లో సమూల మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పురాతన ఆలయాలకు ప్రాశస్త్యం కల్పించాలనేది ప్రభుత్వ సంకల్పం అన్నారు. రాష్ట్రంలోని 210 ఆలయాల్లో అభివృద్ధి పనులకు రూ.290 కోట్లు కేటాయించామన్నారు. పైడితల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.80 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మంత్రి ఆనంతో పాటు పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసనసభ్యురాలు అదితి గజపతి రాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌తో మంత్రి ఆనం మర్యాదపూర్వక భేటీ

పైడితల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం మంత్రి ఆనం.. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్, ఆలయ ధర్మకర్త, గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుని విజయనగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంఎల్సీ కావలి గ్రీష్మ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ పాల్గొన్నారు



# అబద్ధం, అవినీతి కలిస్తే జగన్‌రెడ్డి

- ఆయన కట్టుకథలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు
- గతం మరిచి మద్యంపై పిచ్చి ప్రేలాపనలు
- జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30 వేల మంది బలి
- మెడికల్ కాలేజీలనూ అడ్డుకుంటున్న జగన్ రెడ్డి
- పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియని జగన్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం



జగన్‌రెడ్డి అబద్ధాల కథలను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అబద్ధం, అవినీతి కలిస్తే జగన్‌రెడ్డి అనే విషయం సాక్ష్యాధారా లతో సహా బట్టబయలు అయింది.. కళ్లు పొడుచు కున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కు కున్న జగన్, ఏ అబద్ధం అన్నా రక్షించలేకపోతుందా అనే ఆశతో అబద్ధాల తుపానులో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం, మెడికల్ కాలేజీల విషయంలో ప్రజలను మభ్యపెట్టేం దుకు జగన్‌రెడ్డి మరోసారి అబద్ధాలనే నమ్ముకుని దుష్ప్రచారం చేస్తున్నారని పల్లా మండిపడ్డారు. ప్రజల కంటే ప్రతిపక్ష హోదా ముఖ్యమంటూ అసెంబ్లీకి రాని పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు. జగన్ రెడ్డి చేష్టలకు గురివిందలు కూడా సిగ్గుపడుతున్నాయి. ప్రజలు ఛీ కొట్టినా అబద్ధాలు వల్లె వేయడంలో జగన్ ఏ మాత్రం తగ్గడం లేదు. కేవలం అబద్ధాలు చెప్పడానికే నెలకొకసారి తాడేపల్లి ప్యాలెస్ లో వైసీపీ నేతలతో జగన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడు. జగన్ రెడ్డి అబద్ధాలను వైసీపీ నాయకులే ఛీ కొడుతున్నారు. మంగళవారం తాడేపల్లి ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన వైసీపీ సమావేశంలో అబద్ధాలే అజెండాగా జగన్ మాట్లాడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి పాలనలో కల్తీ మద్యం తాగి నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయ వ్యాధులకు గురై 30వేల మంది పేదలు మరణించారు. అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల దెబ్బతిన్నాయి. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించాయి. జే బ్రాండ్ మద్యంతో పేదల ప్రజల ప్రాణాలు తీసిన జగన్ అండ్ కో నేడు మద్యంపై మాట్లాడటం సిగ్గుచేటు. కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం మద్యం అమ్మి మహిళల తాళిబొట్లు తెంచింది మీరు కాదా? 5 ఏళ్లపాటు మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి వేల కోట్లు దోచుకున్నారు. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిట్ నిర్ధారించింది వాస్తవం కాదా? జగన్ రెడ్డి మద్యం రేట్లను 150 శాతానికి పైగా పెంచి తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా 99.38 శాతం కేవలం నగదు లావాదేవీల ద్వారానే జరిపారు. ఐదు సంవత్సరాల పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నాడు. వైసీపీ హయాంలో కల్తీ మద్యం కారణంగా జంగారెడ్డి గూడెంలో ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్‌ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా పరీక్షిస్తున్నాం. రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. శాంపిల్ పరీక్షలను ముడి సరుకు, బ్లెండ్, బాటిలింగ్ సహా డిపోల్లో కూడా చేస్తున్నాం. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తున్నామని పల్లా స్పష్టం చేశారు.

### మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్‌రెడ్డి

జగన్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు గ్రహణం పట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేని జగన్.. ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసింది. ఇప్పుడు మెడికల్ కాలేజీల పర్యటనలు అంటూ జగన్ కొత్త డ్రామాకు తెరలేపాడు. జగన్‌రెడ్డి చేసిన పాపాలు మెడికల్ కాలేజీలకు శాపాలుగా మారాయి. పీపీపీకి ప్రైవెటైజేషన్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడు తున్నాడు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఉత్తరాంధ్ర మెడికల్ కాలేజీలకు జగన్ పాలన 5 ఏళ్లలో రూ. 200కోట్లు కూడా ఖర్చు చేయలేదు కానీ...రుషికొండ ప్యాలెస్ కు మాత్రం రూ.500కోట్లు ఖర్చు పెట్టింది నిజం కాదా? జగన్‌రెడ్డి విలాసాలపై చూపిన శ్రద్ధ వైద్య కళాశాలల నిర్మాణంపై చూపలేదు. వివేకానందరెడ్డిని హత్యచేసి నెత్తుటి మరకలు తుడిచేసి, సాక్ష్యాధారాలను చెరిపేసి, శవానికి కుట్లువేసి ఆయన మరణానికి కారణం గుండెపోటు అని ప్రచారం చేసిన జగన్నాటక సూత్రధారులు.. మెడికల్ కాలేజీలు కట్టకుండానే కట్టినట్లు ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని చూడటంలో ఆశ్చర్యం ఏముంది? జగన్ రెడ్డి ఎన్ని అబద్ధాల కథలు చెప్పినా మరోసారి నమ్మడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని పల్లా తేల్చిచెప్పారు.

# మద్యంపై వైసీపీ నేతలు మాట్లాడటమా?

- దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది
- ఐదేళ్ల మద్యం స్కాం బయటపడుతుండడంతో డైవర్షన్ పాలిటిక్స్
- తంబళ్లపల్లి కల్తీ మద్యం మూలాలు బయటకు తీస్తున్నాం
- నిందితులను అరెస్టు చేసి, పార్టీ నుండి సస్పెండ్ చేశాం
- మెడికల్ కాలేజీలపై జగన్ రెడ్డి అబద్ధాలు
- ఎన్ఆర్ఐ, సెల్ఫ్ ఫైనాన్స్ కోటా ప్రకటించింది ఆయన కాదా
- 17 మెడికల్ కాలేజీల్లో ఎన్ని పూర్తి చేశారో సమాధానం చెప్పాలి
- కూటమి వచ్చాక మెడికల్ కాలేజీల పనులు వేగవంతం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

మచిలీపట్నం (చైతన్యరథం): మద్యం విషయంలో వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మంగళవారం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మీడియాతో మంత్రి మాట్లాడుతూ తాడేపల్లి ఖజానా నింపుకోవడం కోసం కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు హరించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. నాటి మద్యం స్కాంలోని దొంగలంతా ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెరుగైన మద్యం పాలసీ తీసుకొచ్చాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూనే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పాలసీ రూపొందించాం.

అన్నమయ్య జిల్లాలో మద్యం కల్తీ గురించి మొట్ట మొదట బయట పెట్టిందే ఎక్సైజ్ అధికారులు. తప్పు చేసిన వారిని ఇప్పటికే అరెస్టు చేశాం. తెలుగుదేశం పార్టీ నాయకుల పాత్ర ఉందని తెలిసిన వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేశాం. కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేశాం. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడాల నుకుంటే సహించేదే లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారని మంత్రి రవీంద్ర గుర్తుచేశారు.

సరిహద్దు రాష్ట్రాల్లో నిఘా పెంచడంతో పొరుగు మద్యం దిగుమతి తగ్గి మన ఆదాయం పెరిగింది. కలుగుల్లోంచి ఎలుకల్లా వచ్చి పిచ్చి వాగుడు వాగుతున్న వైసీపీ నాయకులు ఐదేళ్లు ఏం చేశారో.. ఇప్పుడేం జరుగుతోందో తెలుసుకోవాలి. తంబళ్లపల్లి ఘటనలో ముద్దాయికి చెందిన గోదాములో ఉన్న కల్తీ మద్యం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నాం. రాష్ట్రంలో కల్తీ మద్యానికి తావు లేదు. గతంలో కేరళ, హైదరాబాద్ గ్యాంగ్ చేస్తున్న అక్రమాలను గుర్తించి అరెస్టు చేశాం. అన్నమయ్య జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటనలోనూ బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాం. జగన్ రెడ్డి ముఠా ఐదు సంవత్సరాలు చేసిన అక్రమ మద్యం దందా మొత్తం బయటపడుతోంది. అందుకే ఏమీ లేని చోట ఏదో జరిగిపోతోందంటూ హడావుడి చేస్తున్నారు.

రాష్ట్రంలో మద్యం వ్యాపారం మొత్తం పారదర్శకంగా జరుగుతోంది. ప్రతి బాటిల్ తయారీ నుండి అమ్మకం వరకు ట్రాక్ చేస్తున్నాం. మద్యం భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టిన దుర్మార్గం జగన్ రెడ్డిదే. నాటి దుర్మార్గాలు, పన్నుల కారణంగానే ధరల్లో వ్యత్యాసం ఉంది. బెల్టు షాపుల విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోంది. ఎక్కడ ఎవరు తప్పు చేసినా క్షమించేది లేదు. నాటు సారా నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే రాష్ట్రాన్ని నాటు సారా రహితంగా మార్చామని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

హత్యలు చేసి డోర్ డెలివరీ చేసినోళ్లను పక్కన పెట్టుకుంటున్నారు. గంట అరగంట అంటూ మహిళలను వేధించినోళ్లను వెంటేసుకుని తిరుగుతున్న జగన్ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ నాయకుల గురించి మాట్లాడడం విడ్డూరం. తప్పు చేశారేమో అనే అనుమానం వస్తేనే సస్పెండ్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదనే విషయం జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డి చేసిన ఘోరాలను ప్రజలు గుర్తించారు కాబట్టే వారికి 11 సీట్లతో గుణపాఠం చెప్పారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

### మెడికల్ కాలేజీల పేరుతో వైసీపీ నేతల రాద్ధాంతం సిగ్గుచేటు

మెడికల్ కాలేజీల గురించి జగన్‌రెడ్డి అండ్ కో చేస్తున్న ఓవర్ యాక్షన్ హాస్యాస్పదంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. జీవో నెం.107, 108, 133 ద్వారా ఎన్ఆర్ఐ కోటా, సెల్ఫ్ ఫైనాన్స్ కోటా ప్రకటించి, రూ.20లక్షలు,రూ.15లక్షల ఫీజు నిర్ణయించిందెవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజారోగ్యానికే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యం, పేద విద్యార్థులకు ఉచితంగా మెరుగైన వైద్య విద్య అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందే అన్న ఎన్టీఆర్, ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 28 మెడికల్ కాలేజీలు నిర్మించాం. పేదలకు వైద్య సదుపాయాలను చేరువ చేసే లక్ష్యంతో జీనోమ్ వ్యాలీ, మెడ్ టెక్ సిటీ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే. నిమ్స్, స్విమ్స్, బర్డ్ ఆస్పత్రి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఎవరు ఏర్పాటు చేశారో గుర్తు చేసుకోవాలని మంత్రి రవీంద్ర అన్నారు.

### ప్రజల ప్రాణాలంటే జగన్‌కు చులకన

కరోనాతో ప్రజల ప్రాణాలు పోతుంటే.. బ్లీచింగ్ పౌడర్, పారాసిటమాల్ వేసుకుంటే సరిపోతుందన్నపుడే జగన్‌రెడ్డికి ప్రజల ప్రాణాలంటే ఎంత చులకనో అర్థమయింది. 17 మెడికల్ కాలేజీ గురించి మాట్లాడుతున్న జగన్‌రెడ్డి.. వాటిలో ఎన్ని పూర్తి చేశారో సమాధానం చెప్పగలరా?ఆ కాలేజీలకు రాష్ట్రం ఖర్చుచేసిన నిధులెంతో చూపించగలరా? జగన్‌రెడ్డి చెబుతున్న 17 మెడికల్ కాలేజీ కోసం రూ.1450 కోట్లు ఖర్చు చేస్తే అందులో ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినవే. చివరికి పీజీ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన రూ.700కోట్లను కూడా తన ఖాతాలో వేసుకోవడం జగన్‌రెడ్డి నీచ మనస్తత్వానికి నిదర్శనం. మొత్తం మెడికల్ కాలేజీలు పూర్తవ్వాలంటే రూ.8450 కోట్లు అవసరం. రాష్ట్రం ప్రభుత్వం నుండి రూపాయి కూడా ఖర్చు చేయపోవడం వల్లనే ఒక్క కాలేజీ కూడా నిర్మాణానికి నోచుకోలేదు. మెడికల్ కాలేజీల గురించి మాట్లాడే జగన్‌రెడ్డి.. బందరు మెడికల్ కాలేజీకి రావాలని సవాల్ చేశారు. మూడు నాలుగు కాలేజీల్లో అరకొర పనులు చేసి బిల్లులు కొట్టేయడం తప్ప జగన్ రెడ్డి చేసిందేమీ లేదు. పాడేరు మెడికల్ కాలేజీలో 150 సీట్లు ఉంటే సదుపాయాలు లేక 50 సీట్లు మాత్రమే ఇవ్వాల్సి వచ్చింది. 15 శాతం ఎన్ఆర్ఐ కోటా, 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్ కోటాగా నిర్ణయించినది ఎవరో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదల ఆరోగ్యానికి, విద్యకు తొలి ప్రాధాన్యం ఇచ్చి నిర్మాణ పనుల్ని పూర్తి చేస్తున్నాం. పీపీపీ పద్ధతిలో నిర్మాణాలు పూర్తి చేసినా.. జగన్‌రెడ్డి తీసుకున్న విధానాల మేరకే సీట్ల కేటాయింపు ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలన్నీ పూర్తి చేసి 1750కి పైగా మెడికల్ సీట్లు విద్యార్థులకు అందిస్తాం. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మెడికల్ సీట్లు, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంటే.. ఐదేళ్ల పాటు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయని జగన్ పార్టీ ఇప్పుడు ధర్నాలు, రాస్తా రోకోలు అంటూ రాద్ధాంతం చేస్తే ప్రజలు సహించరని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.



### ప్రజాదరణ తట్టుకోలేకే..

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు, మెగా డీఎస్సీ, ఉచిత సిలిండర్ పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్నాం. కూటమి పాలనకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలే మెడికల్ కాలేజీల పేరుతో జగన్‌రెడ్డి హడావుడి చేస్తున్నాడు. కమీషన్ల కోసం గంగవరం పోర్టు, కోఆపరేటివ్ మిల్క్ ఫ్యాక్టరీలు ప్రైవేటు పరం చేసిన పాపం జగన్ రెడ్డిదే. మెడికల్ కాలేజీలను త్వరితగతిన పూర్తి చేయాలనుకుంటుంటే విమర్శలు చేయడనికి సిగ్గుపడాలి. గతంలో చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాలతో దేశ విదేశాల్లో తెలుగు వారు తమకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. మెడికల్, ఇంజీరింగ్, ఐటీ రంగాల్లో ప్రపంచాన్ని శాసించే శక్తులుగా మారారు. ప్రజల్ని మభ్యబెట్టడం, మోసం చేయడం, దగా చేయడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిపోయింది. స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగులను అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలకు తెరలేపాడు. జగన్‌రెడ్డి లాంటి మూర్ఖుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.

# సీఎంగా చంద్రబాబు పదవీ కాలం..

# నేటితో 15 ఏళ్లు పూర్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవికాలం నేటికి (08-10-2025) 15 ఏళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఆయనకు, 2 తెలుగు రాష్ట్రాల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఈ ప్రత్యేక వ్యాసం అందిస్తున్నాం.

1-09-1995న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు విజయవంతంగా 13-05-2004 వరకూ, 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు (3177 రోజులు) పనిచేశారు.

8-06-2014న రెండవ సారి విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29-05-2019 వరకూ 4సంవత్సరాల 11 నెలల 22 రోజులు (1817 రోజులు) పనిచేశారు.

12-06-2024న మూడవ సారి  తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి, ఒక సంవత్సరం మూడు నెలల 27 రోజులు (484 రోజులు) పూర్తి చేసుకుని విజయవంతంగా కొనసాగుతున్నారు.

తొలుత ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రంలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏ నాయకుడూ ఇంతకాలం.. 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేయలేదు.

ఆంధ్ర రాష్ట్రానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రులుగా పని చేసిన వారి పేర్లు, పదవీ కాలం

1. **నారా చంద్రబాబు నాయుడు - 15 సం..లు**
2. **కాసు బ్రహ్మానంద రెడ్డి - 7 సం..ల, 221 రోజులు**
3. **నందమూరి తారక రామారావు - 7 సం..ల, 194 రోజులు**
4. **ఎడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి - 5 సం..ల, 111 రోజులు**
5. **నీలం సంజీవ రెడ్డి - 5 సం..ల, 51 రోజులు**
6. **ఎడుగూరి సందింటి జగన్మోహన్ రెడ్డి - 5 సం..ల, 12 రోజులు**
7. **జలగం వెంగళరావు  - 4 సం..ల, 86 రోజులు**
8. **మర్రి చెన్నారెడ్డి - 3 సం..ల, 232 రోజులు**
9. **నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి - 3 సం..ల, 96 రోజులు**
10. **కోట్ల విజయ భాస్కర రెడ్డి- 2 సం..ల, 175 రోజులు**
11. **దామోదరం సంజీవయ్య-2 సం..ల, 60రోజులు**
12. **నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి  - 1 సం.., 297 రోజులు**
13. **బెజవాడ గోపాల్ రెడ్డి -1 సం..,214 రోజులు**
14. **టంగుటూరి అంజయ్య - 1 సం.., 136 రోజులు**
15. **పాములపర్తి వెంకట నరసింహారావు - 1 సం.., 102 రోజులు**
16. **కొణిజేటి రోశయ్య  - 1 సం.., 82 రోజులు**
17. **టంగుటూరి ప్రకాశం -1 సం.., 45 రోజులు**
18. **భవనం వెంకటరామి రెడ్డి - 208 రోజులు**
19. **నాదెండ్ల భాస్కరరావు - 31 రోజులు**



20-04 1950 తేదీన ఉమ్మడి నారా ఖర్జూర నాయుడు, అమ్మణ్ణమ్మ పుణ్య దంపతులకు జన్మించిన నారా చంద్రబాబు నాయుడు.. 1974లో తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో ఎం.ఎ. పూర్తి చేసి, పి.హెచ్.డి చేసే క్రమంలో, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి, 1978లో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు 1980ల్లో ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మంత్రివర్గంలో మంత్రిగా చేసి, తదనంతర పరిణామాల్లో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాదెండ్ల భాస్కరరావు, ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు వైఎస్ రాజశేఖరరెడ్డి కలిసి, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును గద్దె దించినప్పుడు జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో సమర్థవంతంగా, చాకచక్యంగా వ్యవహరించి, తిరిగి ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. 1989లో తెలుగు దేశం పార్టీ పరాజయం పొందినప్పుడు, ప్రతిపక్ష నాయకుడు అయిన ఎన్టీఆర్‌కు చేదోడు, వాదోడుగా ఉండి, అన్నీ తానై 1994లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి ముఖ్య కారకుడయ్యారు. 1994లో ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రిగా పని చేసి, ఆనాడు తెలుగుదేశం పార్టీలో వచ్చిన సంక్షోభం, తదనంతర పరిణామాలతో నారా చంద్రబాబు నాయుడు 01-09-1995 తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మొదటిసారి ప్రమాణస్వీకారం చేసి, 13-05-2004 వరకూ, 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు (3177 రోజులు) పనిచేశారు.  రెండవ సారి 08-06-2014 న విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29-05-2019 వరకూ 4సంవత్సరాల 11 నెలల 22 రోజులు (1817 రోజులు) పనిచేశారు.

మూడవ సారి  12-06-2024 న తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి, ఒక సంవత్సరం మూడు నెలల 27 రోజులు (484 రోజులు)గా విజయవంతంగా కొనసాగుతున్నారు. మొదట ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్రంలో గానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గానీ, విడివడ్డ ఆంధ్రప్రదేశ్‌లో గానీ ఏ ఒక్కరూ ఇంతకాలం 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేయలేదు.

ఆయన దూరదృష్టి, పట్టుదల, నిబద్ధతతో ఉమ్మడి రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు. సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధిలో పరుగులు తీయించారు. పరిపాలనలో ప్రత్యేకత చాటుతూ అభివృద్ధి ఫలాలు ప్రజలకందేలా చేశారు.

ఈ గవర్నెన్స్, ప్రజలకు రియల్ టైం సర్వీసులు, సిటిజన్ చార్టర్లు, నీటి వినియోగదారుల సంఘాలు, పాఠశాల-తల్లిదండ్రుల మధ్య విద్యా కమిటీల ఏర్పాటు తదితర సంస్కరణలను విజయవంతంగా అమలు చేశారు.

రైతుల సంక్షేమం కోసం వారికి నేరుగా ఆదాయం వచ్చేలా రైతు బజార్‌లు ఏర్పాటు చేసి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేశారు.

ఐటి విప్లవ సారథిగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి, హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మాణంతో ఉమ్మడిరాష్ట్ర రూపురేఖలు మార్చారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది దేశ, విదేశాల్లో ఐటీ రంగంలో అత్యున్నత స్థాయిలో ఉన్నారంటే ఆయన దూరదృష్టే కారణం

సామాజికంగా జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడానికి కీలకంగా వ్యవహరించారు.

మహిళా సంక్షేమం కోసం డ్వాక్రా, పసుపు కుంకుమ స్కీమ్, మహిళా సంఘాల రుణ మాఫీ, పింఛన్లు మొదలైనవి అమలు చేశారు.

నిరుద్యోగ యువత కోసం ముఖ్యమంత్రి యువ నేస్తం, సీఎంఈవై, నూతన స్కిల్స్ ట్రైనింగ్‌లు అందజేశారు.

వెనుకబడిన తరగతులకు విద్య, ఉపాధి కల్పించి, రిజర్వేషన్ ద్వారా సమాజంలో సమానత్వం తీసుకువచ్చారు.

ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన అనంతరం అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

విభజిత రాష్ట్రంలో పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని కృష్ణా నదికి తీసుకొచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి 86% పూర్తి చేశారు.

రాయలసీమలో పులివెందుల, కుప్పం వరకు కృష్ణా జలాలను అందించడంలో విజయం సాధించారు

భారీస్థాయిలో పెట్టుబడులను రాబట్టడంలో సఫలీకృతులయ్యారు.

స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.

రైతుల కోసం అన్నదాత సుఖీభవ కింద డైరెక్ట్ ఫైనాన్షియల్ హెల్ప్ ప్రారంభించారు.

డిజిటల్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి మోడల్‌గా నిలిపారు.

పరిశ్రమలు, పెట్టుబడులు నూతన పారిశ్రామిక విధానం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో తొలి మూడు రాష్ట్రాల్లో నిలిపారు.

ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, నిర్మాణ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించారు.

ఆరోగ్య రంగ పునర్వ్యవస్థీకరణ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రాంలతో గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు.

21 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ఎన్టీఆర్ వైద్య సేవ, చంద్రన్న బీమాతో ఆరోగ్యబీమా, వైద్య సహాయం అందించారు.

విద్యలో మార్గదర్శకుడు: ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ యూనివర్సిటీలు, రాష్ట్ర స్థాయిలో నూతన విద్యా సంస్థలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

వృద్ధులకు పెన్షన్లు భారీగా పెంపు, దివ్యాంగులకు ప్రోత్సాహం, చిన్న వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు, కౌలు రైతులకు హక్కులు, వంటి పథకాలు ప్రవేశపెట్టారు.

వలసలకు అడ్డుకట్ట వేస్తూ, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచుతూ స్వయం ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టారు.

మెగా డీఎస్సీ నిర్వహించి 15 వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించారు.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణపనులు అత్యంత వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

**టీ. గంగాధర్,**
**టీడీపీ కేంద్ర కార్యాలయ సమాచార హక్కు డివిజన్,**
**టీడీపీ రీసెర్చ్, కమ్యునికేషన్ కమిటీ.**

# మున్సిపాలిటీల్లో పక్కాగా వ్యర్థాల నిర్వహణ

- డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలను పర్యవేక్షించాలి
- రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీటికి ప్రణాళికలు
- ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- టిడ్కో ఇళ్లను ప్రతి శనివారం లబ్ధిదారులకు కేటాయించాలి
- వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు వంద శాతం పూర్తి కావాలి
- మున్సిపల్ కమిషనర్లతో వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మంగళవారం నుంచి జరుగుతు న్న మూడురోజుల పాటు వర్క్‌షాప్‌లో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని 77 మున్సిపాలిటీల కమిషనర్లు, ఇంజినీర్లతో మూడు రోజుల పాటు వేర్వేరుగా వర్క్ షాప్ జరగనుంది. మొదటిరోజు 29 మున్సిపాలిటీల నుంచి అధికారులు హాజరయ్యారు. పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ వర్క్‌షాప్‌లో ప్రధానంగా చర్చించారు. 2029 లోగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి ప్రాజెక్టుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ తర్వాత పట్టణాభివృ ద్ధిపై దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టా లని సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ 85 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తొలగించగా.. మరో 20 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను డిసెంబర్ నెలాఖరుకు తొలగిస్తామన్నారు. జనవరి నుంచి ఘన వ్యర్థాలు పూర్తిగా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు అదనంగా కొత్తగా మరో 6 ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని.. ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు డంపింగ్ యార్డ్ రహితంగా మారతాయన్నారు. మరోవైపు ద్రవ వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం అన్న ఆయన..ప్రతిరోజూ ఇళ్లలో ఉపయోగించిన నీటితో పాటు వర్షపు నీరు కోసం కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అమృత్ పథకం 2 ద్వారా మున్సి పాలిటీల్లో రాబోయే రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ముందుకెళుతున్నామన్నారు. ఇక డ్రైనేజీలు, రోడ్లు, వీధి దీపాల కోసం వివిధ పథకాల నిధులతో పాటు మున్సిపాలిటీ ల నిధులు వినియోగించాల్సి ఉందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. అమృత్, ఆసియన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. మరోవైపు మున్సి పాలిటీల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితిపైనా అధికా రులకు పలు సూచనలు చేశారు. నిర్మాణాలు పూర్తవుతున్న ఇళ్లను ప్రతి శనివారం లబ్ధిదారులకు కేటాయించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయా లని సూచించారు. బుధవారం, గురువారం మరికొన్ని మున్సిపాలి టీల అధికారులతో జరిగే వర్క్‌షాప్‌లోనూ మంత్రి నారాయణ పాల్గొననున్నారు. ఈ వర్క్‌షాప్‌లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, టిడ్కో ఎండీ సునీల్‌కుమార్‌రెడ్డి, ప్రజా రోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకరరావు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో వాల్మీకి జయంతి



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ద న్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్హైజ రీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు వాల్మీకి మహర్షి చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## మైనార్టీలకు రూ.41.37 కోట్ల లబ్ధి

- 27,580 ఆటో డ్రైవర్లకు సాయం
- ఇచ్చిన హామీ నెరవేర్చిన ప్రభుత్వం
- న్యాయ శాఖ మంత్రి ఫరూక్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా మైనార్టీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు రూ. 41.37 కోట్లు లబ్ధి చేకూరిందని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలులో 27,580 మంది లబ్ధిదారులకు రూ.15,000 ప్రకారం వారి వారి అకౌంట్లకు ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మైనారిటీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు ఒక్కొక్కరికి కేవలం రూ.10 వేల ప్రకారం 24,393 మందికి రూ.24.39 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆటోడ్రైవర్ల సేవలో పథకానికి శ్రీకారం చుట్టి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 3977 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా (బీసీ-ఈ ముస్లింలకు) 22,975 మందికి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 628 మంది మైనార్టీలకు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కంటే 70 శాతం మొత్తం అధికంగా కూటమి ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షే మ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.

## కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ జగనే



- జే బ్రాండ్లను ప్రోత్సహించి వేల కోట్లు దోచేశారు
- నేడు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారు
- పథకాల అమలుపై చర్చకు సిద్ధమా?
- ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ చైర్మన్ పీతల సుజాత

మంగళగిరి (చైతన్యరథం): కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ జగన్‌రెడ్డేనని ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ చైర్పర్సన్ పీతల సుజాత మండి పడ్డారు. పురాణాల్లో దేవుళ్లు మంచి పనులు చేస్తుంటే రాక్షసులు అడ్డుపడినట్లు.. సీఎం చంద్రబాబు మంచి పనులు చేస్తుంటే జగన్ అడ్డుపడుతున్నాడని ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడా రు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే సూపర్‌సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. 2.42 కోట్ల మంది మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇప్పటివరకు 10 కోట్ల మంది మహిళలు, విద్యార్థినులు ఉచిత బస్సులో ప్రయాణించారు. ఇప్పటివరకు రూ.400 కోట్లకుపైగా వారికి ఆదా అయింది. ప్రతి ఇంటికి స్త్రీ శక్తి పథకం ద్వారా రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

### ఆటో డ్రైవర్లను మోసం చేసిన జగన్

ఆటో డ్రైవర్ సేవలో పథకం ప్రజల మన్ననలు పొందుతుం ది. వైసీపీ హయాంలో రూ.10 వేలే ఇచ్చే.. కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఇస్తుంది. జగన్ ఇచ్చిన దానికంటే రూ.5 వేలు అదనంగా ఆటో డ్రైవర్ సోదరులకు అందజేస్తున్నాం. రూ.436 కోట్లు ఈ పథకం కోసం ఖర్చు చేస్తున్నాం. జగన్ హయాంలో రూ.10 వేలు ఇస్తే రూ.83 వేల వరకు ఏడాదికి లాక్కున్నాడు. డీజిల్ ధరలు పెంచేశాడు. రహదారులు బాగు చేయలేకపోయాడు. పోలీసుల జరిమానాలు, అన్న క్యాంటీన్లు రద్దు చేశాడు. కల్తీ మద్యం ద్వారా ఆటో సోదరుడు నష్టపోయాడు. జగన్ 2.61 లక్షల మందికే కూటమి ప్రభుత్వంలో 2.90 లక్షల మందికి ఇస్తున్నాం. జగన్ కంటే దాదాపు రూ.176 కోట్లు అదనంగా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూట మి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. జగన్ అన్న క్యాంటిన్లు రద్దు చేస్తే... నేడు అన్న క్యాంటిన్లను పునరుద్ధరించాం. 204 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రయోజనం కల్పిస్తున్నాం. జగన్ తన హయాంలో రహదారులను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం రూ.1400 కోట్లు ఖర్చు చేసి నేడు 20 వేల కి.మీ. గుంతల రహిత రహదారులను బాగు చేసిందని వివరించారు.

### 4.71 లక్షల మంది ఉద్యోగాలు కల్పించాం

యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో నేటి వరకు 4.71 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిం చాం. డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేశాం. పోలీస్ శాఖలో 6100 పోస్టులను భర్తీ చేశాం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ 15 నెలల పాలనలో వచ్చాయి. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఉత్తరాంధ్రను ఐటీ హబ్‌గా, రాయలసీమను సోలార్ హబ్‌గా మార్చే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అమ్మఒడి పథకం జగన్ హయాంలో కేవలం ఇంట్లో ఒక్కరి కే అమలు చేశాడు. కానీ కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేశాం. దీపం 2లో భాగంగా రూ.1700 కోట్లు ఖర్చు చేసి రెండు విడతల్లో 2.45 కోట్ల మంది మహిళలకు ఉచిత సిలిండర్లు అందజేశాం. పెన్షన్ పథకాన్ని ప్రారంభిం చిందే టీడీపీ. అన్న ఎన్టీఆర్ రూ.30తో మొదలుపెడితే నేడు చంద్రన్న రూ.4 వేలకు తీసుకొచ్చారు. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి అనారోగ్యం అయితే రూ.15 వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నాం. జగన్ తన హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించాడు. పెన్షన్ రూ.3 వేలు చేస్తానని చెప్పి రూ.250 పెంచి మమ అనిపించాడు. సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా జీఎస్టీ స్లాబుల తగ్గింపుతో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుంది.

### జే బ్రాండ్‌తో ప్రాణాలు తీసింది జగన్‌రెడ్డే

కల్తీ మద్యంపై విమర్శించే హక్కు వైసీపీకి, జగన్‌రెడ్డికి లేదు. కల్తీ మద్యాన్ని పట్టుకున్నదే టీడీపీ ప్రభుత్వం. నిందితుల్లో టీడీపీకి చెందిన వారు ఉన్నారని తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. కానీ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు వైసీపీ నేతలు ఎన్ని నేరాలు చేసినా ఒక్కరినీ కూడా సస్పెండ్ చేయలేదు. కల్తీ మద్యాన్ని ప్రోత్సహించి జే బ్రాండ్స్‌ను ప్రమోట్ చేసిందే జగన్‌రెడ్డి. కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ అంతా ఆయనే. జంగారెడ్డిగూడెంలో 27 మంది అన్యాయంగా కల్తీ మద్యం తాగి చనిపోయారు. ఆ కల్తీ మద్యం తయారు చేసింది వైసీపీ వాళ్లు.. సీఎంగా ఉన్న జగన్‌రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దళిత డ్రైవర్‌ను ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేస్తే అతనిపై చర్యలు తీసుకున్నారా జగన్ రెడ్డి. నేరాలు ఘోరాలు చేసిన వైసీపీ నేతలను జగన్ వెనకేసుకొచ్చారు. తప్పు చేశాడని తెలిస్తే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసే నైజం మా నాయకుడు చంద్రబాబుది. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ వర్గం ప్రశాంతంగా లేదు. ప్రజలను పీడించుకుతిన్నారు. పులివెందులలో దళిత మహిళపై అత్యాచారం చేస్తే సీఎంగా ఉన్న జగన్ రెడ్డి ఏం చేశాడు. కనీసం స్పందించలేదు. జగన్ తన పాలనలో ఏ ఒక్క వర్గానికి సంక్షేమ పథకం సక్రమంగా అమలు చేయడం లేదు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం.



టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఏవి రమణని సత్కరిస్తున్న పార్టీ నాయకులు.

# జే బ్రాండ్లతో ప్రాణాలు తీసింది జగన్‌రెడ్డే

- దోషులకు అండగా నిలిచిన క్రూరుడు
- కల్తీ మద్యానికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్
- గత ప్రభుత్వంలో నిందితులపై చర్యలు లేవు
- కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే విమర్శలా
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): కల్తీ మద్యంతో వేలమంది ప్రాణాలు తీసిన జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభు త్వంలో రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారింది. కల్తీ మద్యానికి చాలా మంది అనారోగ్యానికి గురై మరణించిన సంఘటనలను మనం ఎన్నో చూశాం. ఈ రోజు కల్తీ మద్యం గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతూంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది. జగన్ రెడ్డి పాలనలో స్వయంగా వారి పార్టీ నాయకులే డిస్టిలరీలను ఏర్పాటు చేసి నగదుకు లిక్కర్ అమ్ముకుని సొమ్ము చేసుకున్న సంఘటనలు చూశాం. వైసీపీ పాలనలో రూ.3 వేల నుంచి రూ.4 వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగింది. మీరు కూడా కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం అంటూ మాట్లాడుతున్నారు. తెలుగు దేశం, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా శాంతి భద్రతలపై కానీ, అవినీతి, అరాచకాల పాలిత సింహస్వప్నంలా వ్యవహరించారు. ఈ రోజు ప్రజల ఆరోగ్యమే.. ప్రభుత్వ బాధ్యత, భద్రత అని నకిలీ మద్యం అమ్మకా లపైన, తయారీ కేంద్రాలపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టుంది. అంతేకాకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్తీ మద్యం తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తుంది. ఇందులో పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకునేందుకు కూటమి ప్రభుత్వంలో ఎటు వంటి అవినీతి, అరాచక వ్యవహారాలు ఎవరు చేసినా కూడా చర్య లు తీసుకునేందుకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని టీడీపీ నాయకులనే సస్పెండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో కల్తీ మద్యం వ్యవ హారంలో రాజీపడే పడేది లేదని హెచ్చరించారు. పార్టీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డిని, సురేంద్రనాయుడు అనే వ్యక్తిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పోలీసులు కూడా వారి మీద చర్యలు తీసుకుంటున్న పరిస్థితులు కూడా చూస్తున్నాం. ఎక్కడో మద్యం కుంభకోణం జరిగితే ప్రభుత్వం మీద విషప్రచారం చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

**ఉనికి కోసమే విష ప్రచారం**

జగన్‌రెడ్డి అరాచక పాలన నుంచి ప్రజలు తేరుకుని ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా ముం దుకు పోతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్ర మాలను ప్రజల కోసం అమలు చేస్తుంటే ఉనికిని కాపాడుకు నేందుకు ప్రభుత్వం మీద విష ప్రచారం చేస్తున్నారు. మీరు మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు అవినీతి చేశారని ఆధారాలతో సహా సిట్ కోర్టు ముందు పెట్టిన తరువాత మీరు పార్టీకి చెందిన ఎంపీలు కానీ, సీఎంఓ సంబంధించిన మాజీ అధికారులు కానీ జైళ్లలో 70-80 రోజులు ఉండాల్సిన పరిస్థితి. వాళ్లను నువ్వు సస్పెండ్ చేశారా? వాళ్ల మీద కనీస తాత్కాలిక చర్యలు తీసుకు న్నారా? మీరు అధికారంలో ఉన్నప్పుడు మద్యం కుంభకోణం భాగస్వాములు అయిన వారితో మాకు ఎటువంటి సంబంధం లేదనే విషయాన్ని ఎన్నడైనా మీడియా ముందుకు చెప్పారా? అని ప్రశ్నించారు. ఎంత అవినీతి కుంభకోణం జరిగిన మీ పార్టీ నుంచి ఎటువంటి చర్యలు ఉండవు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వ పాలన నిరంతరం ఒక సమర్ధ వంతమైన, నీతివంతమైన పరిపాలన, అవినీతి లేని పరిపాలన చేస్తుందని తెలిపారు.

**చర్యలు తీసుకుంటే విమర్శలా?**

కల్తీ మద్యంపై పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులను ఆదేశాలిచ్చి అన్ని రకాలుగా దోషులను అరెస్టు చేసి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం పాలనలో కల్తీ మద్యం తాగి విజయవాడకు చెందిన వారు మరణిస్తే.. మీ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడిన విషయాలు ప్రజలు ఇంకా మరచిపోలేదు. "చచ్చిపోతే.. చచ్చిపోయారు.. పోయిన వారందరూ పోయారు" అంటూ ఇష్టానుసారంగా మాట్లాడిన విషయం మీకు గుర్తు లేదా..? మీరు మరచిపోయిన ప్రజలు ఎవరు కూడా మర్చిపోలేని పరిస్థితి. మద్యం వ్యాపారం అంటే ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేయడమేనని జగన్ రెడ్డి 2019 ఎన్నికల్లో చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేస్తానని అధికారం లోకి వచ్చిన తరువాత మద్య నిషేధం చేయకపోగా, జే బ్రాండ్లను తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ధ్వజమెత్తారు.

**జే బ్రాండ్లతో 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు**

కల్తీ మద్యంతో ఇబ్బంది పడకూడనే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. పేదల ఆరోగ్యంతో పాటు వారి ఇళ్లను గుల్ల చేసి వారి జీవితాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆడుకుంది. జగన్‌రెడ్డి పాలనలో జరిగిన మద్యం కుంభకోణం వల్ల అధికారులే కాదు.. వారి కింద ఉన్న అటెండర్లు కూడా జైలుకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం ఎప్పుడు కూడా పారదర్శక పాలన అందిస్తుందనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా జే బ్రాండ్ కల్తీ మద్యం వల్ల 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు.. కల్తీ మద్యానికి మూల విరాట్ ఎవరైనా ఉన్నారా అనే ప్రశ్న వస్తే అది జగన్‌రెడ్డి మాత్రమే అనే విషయం ప్రజలకు స్పష్టం తెలియజేయాల్సిన అవస రం ఉంది. ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ మాఫియా, ఎర్ర చందనం మాఫియా... ఇటువంటి మాఫియా అన్నింటి కోసమే వైసీపీ ప్రభుత్వం పాలన సాగించింది. అందుకే ఈ రోజు ఆర్థికంగా చితికిపోయి.. ఆదాయం లేక నాశనం చేస్తే... దానిని గాడిన పెట్టేందుకు చంద్రబాబు చేస్తున్న కష్టం ప్రజలందరూ కళ్లతో చూస్తున్నారు. అభివృద్ధి-సంక్షేమం ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని స్పష్టం చేశారు.

**కల్తీ మద్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు**

గత ప్రభుత్వ పాలనలో మద్యం రేట్లు పెంచి.. దాన్ని మళ్లీ కల్తీ మద్యం రూపంలో విక్రయించి అక్రమ ఆదాయాన్ని పొంది.. ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి కొట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం రేట్లను తగ్గించింది. నాణ్యమైన మద్యం, అన్ని రకలైన మద్యాన్ని అందు బాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా.. వాళ్ల ఆరోగ్య పాడుకాకుండా నాణ్యమైన మద్యం తోనే అమ్మకాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యం వల్ల దాదాపు 30 వేల మంది కాలేయం దెబ్బతిన్నట్లు మెడికల్ రిపోర్టులు ఆధారాలతో సహా ఉన్నాయి. నరాల వ్యాధి వల్ల దాదాపు 12,600 మంది ఆనారోగ్యం పాలైనట్లు మెడికల్ రిపోర్టులు ఉన్నాయి. ఇన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజల ఆరోగ్యం, ప్రజల ఆస్తులు, ప్రభుత్వానికి ఆదాయం రాకుండా నష్టం కలిగించే పనులు మీరు చేసి.. కల్తీ మద్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రోత్సహించి నాశనం చేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని బాగు చేస్తూ పారదర్శక పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక ఉనికి కోసం లేనిపోని అసత్య ప్రచారాలను సృష్టిస్తూ రోత మీడియా ద్వారా పెద్ద పెద్ద రాతలు రాస్తూ నమ్మించే ప్రయ త్నం చేస్తున్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నిని కూడా రాష్ట్ర ప్రజలెవ్వరూ కూడా నమ్మే స్థితిలో లేరు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎవరు అని చిన్న పిల్లాడిని అడిగిన జగన్‌రెడ్డేనని టక్కున చెప్పే స్థాడు. రాష్ట్రాన్ని నాశనం చేసిన ముఖ్యమంత్రి చీకటి చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తిగా జగన్‌రెడ్డి మిగిలిపోయాడనే విషయాన్ని వైసీపీ నాయకులు గుర్తు చేసుకోవాలని హితవుపలికారు.

# వారసత్వ భూమి ఆక్రమించారు

- మహిళపై వైసీపీ సర్పంచ్ వేధింపులు
- తప్పుడు పత్రాలతో భూ కబ్జా



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై అర్జీలు వెల్లువెత్తాయి. సత్యసాయి జిల్లా తనకల్లు మండలం తవలం గ్రామానికి చెందిన పవన్ నాయక్ మంగళ వారం సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో సర్వే నెం.1244-2లో 0.82 సెంట్లు భూమి తమ పెద్దల నుంచి వారసత్వంగా సక్రమించింది. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో రామమూర్తి నాయక్, నాగరాజు నాయక్, సాంబమూర్తి నాయక్ అనేవారు తమ భూమి ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్‌లైన్ చేసుకుని తమ భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై పలు మార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు అర్జీలు స్వీకరించారు.

**వైసీపీ సర్పంచ్ బెదిరింపులు**

వైసీపీ సర్పంచ్ గుటిపూటి రఘు మరో నలుగురు వ్యక్తులు కలసి జూన్ 20న గ్యాంగ్ రేప్ చేశారని కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన మహిళ తెలిపింది. దీనిపై పెద్దపాడు పరిధిలో కేసు పెట్టగా ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ తెచ్చుకున్న రఘు తమపై కక్షపెట్టుకుని పూలంటి జోబితో కలసి భయాందోళన లకు గురిచేస్తూ బెదిరిస్తున్నాడని వివరించింది. కక్షసాధింపు చర్యలకు పాల్పడిన పూలంటి జోబి, మొద్దు సురేష్, రఘులపై గన్నవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరారు.

**భూమి ఆక్రమణ యత్నం**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం సీతాపురం గ్రామానికి చెందిన కర్రి లక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తిర్లంగి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 178/2లో 0.66 సెంట్లు భూమి తమ పూర్వీకుల నుంచి వంశ పారంపర్యంగా వస్తుంది. సర్వే నెం.161లోని భూమి తమ తాత సత్తారు దండాసి నుంచి తండ్రి సత్తారు వేణుగోపాలరావుకు వారసత్వంగా దాఖలైంది. పట్టా నం. 161, పాస్‌బుక్ నం. 17216తో ప్రభుత్వ రికార్డుల్లో ఉంది. ఈ భూమిపై ఆధారంగా 2009 నుంచి ఎస్‌బిఐ టెక్కలి బ్రాంచ్‌లో వ్యవసాయ రుణాలు తీసుకుంటూ వస్తున్నారు. తేది 04.06.2022న రిజిస్ట్రేషన్ నెం.1893/2022 ద్వారా తమకు పసుపు కుంకుమ ఆస్తిగా 0.66 సెంట్లు భూమిలో సగభాగం 0.33 సెంట్లు రిజిస్టర్ చేశారు. అయితే తమ గ్రామానికి చెంది న బొరిగి సత్యం, బొరిగి అమృతరావు తప్పుడు పత్రాలతో ఓ.ఎస్. 58/2022గా కోర్టులో కేసు వేసి తమ భూమిని ఆక్ర మించేందుకు ప్రయత్నిస్తున్నారు. కోర్టు కేసు పెండింగ్‌లో ఉండ గానే మట్టితో కప్పి స్వాధీనం చేసుకోవాలని చూస్తూ తమపై దౌర్జన్యం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమి హద్దులు చూపించాలి**

చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం బోనంవారిపల్లె గ్రామానికి చెందిన నారాయణ స్వామి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తెలంగాణ, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో సుమారు 30 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగం చేశాను. పోలీస్ కానిస్టేబుల్ సెలెక్ట్ అయ్యి ఎస్ఐగా రిటైర్ అయ్యాను. రిటైర్ అయిన తరువాత తమ స్వంత స్థలం బోనంవారిపల్లెలో జీవనం సాగిస్తున్నాను. తమ కుటుంబానికి చెందిన తమ తండ్రి గారి ఆస్తి కొంతమంది స్థానికులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకు ని తమను ఇబ్బంది పెడుతున్నారు. దౌర్జన్యం చేసి బెదిరిస్తు న్నారు. గత ప్రభుత్వంలో అనేక సార్లు ఈ విషయంపై ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. భూమి సరిహద్దులను చూపించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**విద్యార్థినులు, మహిళా ఉద్యోగులపై అధికారి వేధింపులు**

తిరుపతికి చెందిన విజయ్‌కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ సంక్షేమ, సాధికారిత అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినులు, మహిళా ఉద్యోగులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. ఆ అధికారిని విధుల నుంచి తొలగించి విచారించాల్సిందిగా కోరారు.

### తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌తోనే

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- వైసీపీని రాష్ట్రం నుంచి బాయ్‌కాట్ చేయాలి
- ఆ పార్టీ నీచ సంస్కృతిని ఖండించాలి
- పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు



అమరావతి(చైతన్యరథం): అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా కుట్రలకు పాల్పడిన వైసీపీని రాష్ట్రం నుంచి బాయ్‌కాట్ చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే పెద్దల డైరెక్షన్‌తోనే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడు తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బుర ద జల్లడానికి ప్రయత్నించిన వైసీపీ నీచ సంస్కృతిని ప్రజా సంఘాలు, కుల సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలి. కౄరత్వ మే తప్ప మానవత్వం తెలియని నేతలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేసి నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలను సభ్యసమాజం నుంచి వెలివేయాలి. రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా లెక్కే చేయని క్రూర స్వభావం ఉన్న జగన్‌రెడ్డి.. రాష్ట్రంలో ఉండటానికి అర్హుడు కాదు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలపై దాడి చేయడమే. ఇది దళితు లను అవమానించడమే. విగ్రహ ధ్వంసం కేసులో వైసీపీ నేతలు గోవిందయ్య, ఇతరులు స్వయంగా పట్టుబడి జైలుకు వెళ్లినా జగన్ రెడ్డి మౌనంగా ఉండటం దేనికి సంకేతం. దళితులంటే జగన్‌కు ఎందుకు అంత చిన్న చూపు. విగ్రహాలు పగలగొట్టడం, తగుల బెట్టడం, రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేలా కుట్రలు చేయడం వైసీపీ నీచ రాజకీయ పేటెంట్. ఐదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి చేసిన ఒక్క మంచి పని లేదు. ప్రజలు ఛీకొట్టి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొబెట్టినా బుద్ధి మారని జగన్.. సమాజంలో అశాంతిని రేకెత్తించేలా కుట్రలు పన్నుతున్నాడు. దళితులంటే జగన్‌కు గిట్టదు. సొంత పార్టీలో దళిత ఎమ్మెల్యేలు చెప్పులు లేకుండా జగన్ నివాసంలోకి రావాలి. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను హత్య చేశారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. దళితు డైన సింగయ్యపై జగన్‌రెడ్డే స్వయంగా కారు ఎక్కించి తొక్కించి చంపేశారు. ఇన్ని కుట్రలు దళితులపై ఎందుకు? ఇంకా ఎంత కాలం దళితుల పేరు చెప్పి కుట్ర రాజకీయాలు చేస్తావ్? ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులు మనశాంతిగా ఒక్కరోజూ గడపలేదు. ఏ రోజు ఏ కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తారో తెలియక భయ పడ్డారు. వైసీపీ హయాంలో 56 వేల మందికి దళితులపై దాడు లు, 192 మందిని హత్య చేశారని స్వయంగా రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. జగన్‌రెడ్డి పాలనంతా దళితులపై దాడులు, విధ్వంసాలే జరిగాయి. కూటమి ప్రభుత్వంలో ప్రశాంత వాతావర ణంలో ప్రజలు జీవనం సాగిస్తుంటే... అశాంతిని రేకెత్తించే విధంగా జగన్ కుట్రలకు తెరలేపుతున్నాడు. ప్రజలు ఇది గమనించాలి. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని విధ్వంసాలు చేయాలని ప్రయత్నించినా తిప్పికొడతాం. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకొని హుందా రాజకీయాలు చేయాలని హితవు పలికారు.

# కల్తీ లిక్కర్‌కు బ్రాండ్ జగన్‌రెడ్డి

- ఎన్ని జన్మలెత్తినా ఆ పాపాలు కడుక్కోలేడు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): కల్తీ మద్యం గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.3500 కోట్ల స్కామ్‌తో ప్రజల ప్రాణాలతో ఆడుకున్నది జగన్ హయాంలోని వైసీపీ ప్రభుత్వం. అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీసి అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేశారు. నేడు ఏ మొహం పెట్టుకుని మీ లిక్కర్ పాలసీని సమర్థించుకుంటారు? ప్రపంచ రాజకీయ చరిత్రలో మీలా ఇంత పచ్చి అబద్ధాలు ఆడే మరొక నాయకుడు ఉండడు..ఉండబోడు. క్యాష్ అండ్ క్యారీ సిస్టమ్‌తో జే బ్రాండ్ మద్యమే తాగాలనే కండిషన్ పెట్టి వేల మంది ప్రాణాలను తీసి.. లక్షల మందిని ఆస్పత్రి మంచమెక్కించిన జగన్ ..మీ బిడ్డనే అంటూ ప్రజల బుర్ర ముంచారని మండిపడ్డారు. మద్యం తయారీ, సరఫరా, అమ్మకం ఇలా అన్ని విభాగాలను నీ చేతిలో పెట్టుకుని వేలకోట్ల నోట్లకట్టలతో దంపు పెట్టుకున్న మీరా మాట్లాడేది? నకిలీ మద్యం సమాచారం అందగానే దాడులు చేసింది, అరెస్టులు చేసింది మేమే. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సస్పెండ్ చేసిందీ మేమే.. ఇదీ చట్టంపై, ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. మద్యం విధానంలో ఒక పారదర్శకత తేవడమే కాక ప్రజలు కోరుకున్న మద్యం తాగే స్వేచ్ఛ, డిజిటల్ చెల్లింపులు ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తీసు కోవడం కూటమి ప్రభుత్వ విధానం. నిత్యం నేరగాళ్లకు కొమ్ము కాస్తూ ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిన మీరు..ఎన్ని జన్మలెత్తినా పాపాలను కడుక్కోలేరు అని హితవుపలికారు.

# మహాపాపి విమర్శకు అర్హతేదీ!?

జగన్‌రెడ్డిని జనం పాతాళంలో పాతరేసినా మార్పు రావడం లేదు. ఏ ప్రజలు ఆయనను పాతాళానికి తొక్కేశారో.. వాళ్లనే బురిడీ కొట్టించేందుకు అనుక్షణం అబద్ధాల అభాండాలను ప్రయోగిస్తూనే ఉన్నారు. అబద్దాల బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్‌రెడ్డి మాటలు వింటుంటే ఒళ్లంతా కంపరమెత్తుతోంది. ఐదేళ్ల అరాచకాన్ని, అవినీతిని ప్రజలు ఎప్పటికీ మరువరని తెలిసీ.. అబద్ధాలనే నమ్ముకొని మరోమారు వంచించే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు జగన్‌రెడ్డి. జనం ముందుకొచ్చి శ్రీరంగనీతులెన్ని చెప్పినా.. మద్యం డెకాయిట్లను మరోసారి నమ్మి మోసపోవడానికి జనం సిద్ధంగా లేరని జగన్ గుర్తెరగాలి. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కాటుకు ప్రజలు విగతజీవులైతే.. వాటిని సహజ మరణాలుగా చిత్రించి నిందితుల్ని కాపాడే ప్రయత్నం చేసిన జగన్‌రెడ్డి –నేడు కల్తీ మద్యమంటూ గుండెలు బాదుకోవడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. నేడు కల్తీ మద్యం నిందితుల్లో తెలుగుదేశం నేతలున్నారని తెలియగానే.. పార్టీ సస్పెండ్ చేసి అరెస్టు చేయించింది. కల్తీ మద్యాన్ని పట్టుకున్నది కూడా కూటమి ప్రభుత్వమే. కానీ జగన్ ఐదేళ్ల పాలనలో ఏం ఉద్ధరించారో విస్మరించి.. ఆరోపణలు చెయ్యడం సిగ్గుచేటు. ధనదాహంతో 'జే బ్రాండ్' మందుపోసి.. వేలమంది బడుగుల ప్రాణాలతో చెలగాటమాడిన చరిత్ర జగన్‌ది. దళితులను హత్యచేసి శవాలను డోర్ డెలివరీ చేసిన వాళ్లకు రక్షణ కల్పించిన నీచ చరిత్రను ప్రజలెలా విస్మరిస్తారు?

అక్రమాలకు తావివ్వకుండా వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీ తెచ్చినట్టు పార్టీ నేతల దగ్గర జగన్ చెప్పడాన్ని మించిన పెద్ద అబద్ధం మరొకటి ఉండదు. క్వాలిటీ చెక్ చేశాకే ప్రభుత్వ దుకాణాల్లోకి లిక్కర్‌ను పంపుతూ.. నిర్దుష్ట సమయాల్లోనే అమ్మకాలు సాగించినట్టు బరితెగించి అబద్ధాలు చెప్పడం జగన్ మార్క్ రోత రాజకీయాలకు దర్పణం. జగమెరిగిన అక్రమార్కుడి ఏలుబడిలోనే గతంలో ఎన్నడూ లేనంతగా కల్తీ మద్య ప్రవాహానికి లాకులెత్తి.. అభాగ్య జీవితాల్లో మరణ మృదంగం మోగించింది ముమ్మాటికే జగనే. మందుబాబుల గొంతుల్లో కాలకూట విషం పోసి.. వేలాది ఆడబిడ్డల మాంగల్యాలకు నిప్పుపెట్టి.. శోకాగ్నులు రగిల్చిన మద్యం మారీచుడు జగన్‌రెడ్డేనన్నది జగమెరిగిన సత్యం. వైసీపీ హయాంలో నకిలీ మద్యానికి బలైపోయింది బడుగు బలహీనవర్గాల నిరుపేదలే. ధనదాహంతో కాలకూట విషాన్ని మించిన జె–బ్రాండ్లను జనంమీదకు వదిలిన పాపకార్యమే.. నిరుటి ఎన్నికలలో పార్టీ పతనానికి కారణమైంది.

నాసిరకం మద్యం నిరుపేదల్ని బలిగొంటుంటే, శవాలమీద కాసులేరుకున్న ఘట్టాలు రాష్ట్ర ప్రజలు మరువరుగాక మరువరు. విషపూరితమైన మద్యంతో ప్రజారోగ్యాన్ని పొట్టన పెట్టుకున్నాడన్న అపవాదు.. జగన్ జీవితం నుంచి ఈ జన్మకు చెరిపేయలేనిదే. ఏపీని 'గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా తయారుచేసిన జగన్‌రెడ్డి.. వంద ఎలుకలు మింగిన పిల్లి సత్య వచనాలు ప్రవచించినట్లు.. ఇప్పుడు సూక్తులు వల్లిస్తుండటం సిగ్గుచేటు. తాను చేసిన పాపాలు దాచిపెడుతూ.. ఐదేళ్ల దరిద్రపు పాలనపై గొప్పలు చెప్పుకుంటూ మురిసిపోవడం చూస్తుంటే –గురివింద తన అందానికి తానే మురిసినట్టుంది. దేశంలో జగన్‌రెడ్డి సాగించిన సిగ్గుమాలిన పాలన.. చరిత్ర మరిచిపోతుందనుకోవడం అవివేకం!

మద్యంపోసి ప్రజలను దోచుకోవాలన్న ఆలోచన డెకాయిట్లకు వచ్చేదే. అధికారంలోకి రాకముందే మద్యంమీద కాసులు ఎలా ఏరుకోవాలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుని.. గద్దెనెక్కగానే ప్రభుత్వ దుకాణాల ముసుగులో విషాన్ని అమ్ముకున్న ఘనత జగన్ పరివారానికే సాధ్యమైంది. తాము తయారుచేసిన బ్రాండ్‌లను తామే అమ్మాలని, అమ్మే బ్రాండ్లు తనవాళ్లే తయారు చేయాలని, తమ వారే రవాణా చెయ్యాలని, తమవారే అమ్మాలని.. ఇలా తయారీనుండి అమ్మకంవరకు నడిపించి –చరిత్ర ఎరుగని దోపిడీకి పాల్పడిన దుష్టనాయకుడు ఇప్పుడు మద్యంపై నీతులు చెప్పడం.. దెయ్యాలు వేదాలు వల్లించడమే! ఆర్థిక దోపిడీయే కాదు, ప్రజారోగ్యాన్ని కల్తీ మద్యానికి తాకట్టుపెట్టి.. కుటుంబాలకు కుటుంబాల ఉసురు పోసుకున్నదీ జగనే. 2019–24 మధ్యకాలంలో ప్రభుత్వమే అమ్మిన కాలకూట విషానికి ఎంతమంది జీవచ్ఛవాలుగా మిగిలారో.. ఎంతమంది విగత జీవులయ్యారో గణాంకాలు లేకపోలేదు. విశాఖపట్నం కేజీహెచ్‌లోని ఉదరకోశ వ్యాధుల విభాగంలో 2021 జులైనుంచి 2022 జూన్‌మధ్య 1,060మంది చేరితే.. అందులో 471మంది మద్యం సంబంధిత అనారోగ్యం బారినపడ్డవారే. ఏడాది వ్యవధిలో అలాంటివారు ఒక్క ఆస్పత్రిలోనే 36మంది చనిపోయారన్నది వైసీపీ ప్రభుత్వంలోని లెక్కలే. వారానికి ఇద్దరు చొప్పున ప్రాణాలు వదిలారన్నది అప్పట్లో సిబ్బంది చెప్పిన మాటే. కేజీహెచ్ ఉదరకోశ వ్యాధుల విభాగం వార్డులో 37మంది చికిత్స పొందితే.. వారిలో 25మంది విషపూరిత మద్యంతో అనారోగ్యం బారిన పడ్డవారేనని అధికారులే తేల్చారు. ఈ గణాంకాలను చరిత్ర పుటల్లోకి కుక్కేసి.. జగన్‌రెడ్డి గాలి ముఠా కూటమి ప్రభుత్వం ఆరోపణలు గుప్పించడం సిగ్గుమాలినతనం.

2022 మార్చిలో జంగారెడ్డిగూడెంలో నాటు సారా కాటుకు ఎందరో అభాగ్యులు ప్రాణాలొదిలేస్తే.. వైసీపీ సర్కారు సహజ మరణాలుగా బుకాయించి చేతులు దులుపుకొన్న నీచాతి నీచమైన ఘట్టం దాచేస్తే దాగేదేనా? కల్తీ మద్యం బారినపడిన వారి దీన రోదనలు చూసిన వారి గుండెలవిశాయి. కల్తీ మద్యమే ప్రాణాలు బలిగొన్నదన్న కఠోర వాస్తవాలు బయటపడినా.. దీర్ఘకాలిక వ్యాధులవల్ల సంభవించిన సహజ మరణాలంటూ తనదైన శైలిలో అసెంబ్లీ సాక్షిగా బుకాయించి ఎదురుదాడి సాగించిన జగన్‌రెడ్డిని ఎవరు మాత్రం క్షమించగలరు? కల్తీసారా కాటుకు వారం వ్యవధిలోనే దాదాపు 30మంది మృతి చెందడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెడితే.. సారా మరణాలు కాదు, సహజ మరణాలంటూ ప్రభుత్వం ఎదురు దాడి చేసింది నిజం కాదా? మృతుల్లో నలుగురే వృద్ధులు.

మిగిలినవారంతా 40నుంచి 50ఏళ్ల వయస్కులే. వారిలో ఎటువంటి అనారోగ్య సమస్యలూ లేవని, సారా సేవనంవల్లే నీరసం, విరోచనాలతో మరణించారని మృతుల కుటుంబీకులు భోరున విలపించిన రోదనలు రాష్ట్రం మర్చిపోగలదా? కొడుకులు మరణించి తల్లితండ్రులు, భర్తను కోల్పోయిన మహిళలు అనాథలైన ఘట్టాలకు సాక్షీభూతాలుగా బాధిత కుటుంబాలు ఇంకా రోధిస్తూనే ఉన్నాయి. నాసిమద్యం మరణాలపై విచారణ జరపాలంటూ శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన టీడీపీ సభ్యులను మండలినుంచి సస్పెండ్ చేసింది నిజం కాదా? కల్తీ మద్యానికి బలైపోయారని కుటుంబాలు గగ్గోలు పెడుతుంటే.. అనారోగ్య సమస్యలతో చనిపోయారని చెప్పాలంటూ బాధిత కుటుంబాలను పోలీసులతో బెదిరించింది జగన్ ప్రభుత్వం కాదా? జగన్ ముఠా మొత్తం సహజ మరణాలేనని వాదించినప్పటికీ.. ఫోరెన్సిక్ నివేదికల్లో సహజ మరణాలు కావని వెల్లడైన విషయం నిజంకాదా? కల్తీ మద్యంతో 43మంది, శానిటైజర్ తాగి 63మంది ప్రాణాలు పోగొట్టుకుంటే.. చలించిపోవాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులే.. తమ మద్యం ముఠాను రక్షించే విధంగా వ్యవహరించడాన్ని ఏం పాలన అనాలి? ఎక్కడి రాజకీయం అనుకోవాలి? తన తప్పులను కప్పిపుచ్చుకుని.. పాత విషయాలు చర్చకు వస్తాయన్న భయంతో నకిలీ మద్యం పాపాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు అంటగట్టే ప్రయత్నం చేయడం జగన్ మార్క్ బురద రాజకీయానికి నిలువుటద్దం!

జగన్ హయాంలో జంగారెడ్డిగూడెంతోపాటు పరిసర ప్రాంతాలు, కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో నాటుసారా తయారీ, విక్రయాలు కుటీర పరిశ్రమగా సాగింది. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ బ్యూరో అధికారులు నాలుగైదు రోజులుపాటు నాటు సారా తయారీ కేంద్రాలపై జరిపిన దాడుల్లో ధ్వంసం చేసిన బెల్లం ఊట, స్వాధీనం చేసుకొన్న నాటు సారా లీటర్ల వివరాలు చూస్తే క్షేత్రస్థాయిలో నాటు సారా తయారీ దందా ఎంత విచ్చలవిడిగా సాగిందో అర్థమవుతుంది. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఎవరు ఎక్కడ నెలకొల్పారో స్థానిక వైసీపీ నాయకులకు, అధికార యంత్రాంగానికి, పోలీసులకు తెలిసినా వాటాలు, చెల్లింపుల మాటున రాజకీయ రక్షణ కవచం కప్పింది జగన్ కాదా? గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా పొంగి ప్రవహించి రాష్ట్రంలో నకిలీ సారాజ్యం విస్తరించింది జగన్ హయాంలోనే. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే కల్తీ మద్యం తయారీదారులుపై ప్రేమాభిమానాలు చూపిందీ జగనే. నకిలీ మద్యంతో పేదల రక్తాన్ని కాసులుగా పిండుకొంటూ.. బూటకపు సంక్షేమంతో బురిడీకొట్టించి బడుగుజీవుల బలహీనతను సొమ్ము చేసుకున్నది జగన్ సర్కారు. జగన్ ధనదాహానికి పచ్చని కుటుంబాలు నాశనమయ్యాయి. ఒకపక్క అక్కచెల్లెమ్మలన్న మాట మాటలు చెబుతూ.. నకిలీ మద్యం పోసి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచిందీ జగన్ సర్కారే. తన హయాంలో సాగిన మహా పాపకార్యాన్ని ప్రస్తావించకుండా.. అబద్ధాలను నీతి సూత్రాలుగా వల్లిస్తూ.. ఎన్డీయే సర్కారుపై బురద చల్లేందుకు తెగబడటం జగన్ నీతిమాలిన రాజకీయానికి నిదర్శనం కాకపోదు!

- నీరుకొండ ప్రసాద్

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికి లాభం

●ఇంటింటి ప్రచారం చేపట్టిన జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండల కేంద్రంలో అరకు వేలి అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డుంబ్రిగుడ మండల కేంద్రంలోని దుకాణాల వద్దకు వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్దఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి అని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం అరకు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ... జీఎస్టీ 2.0 కింద అనేకమైన స్లాబ్స్ ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జీఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి గురుకుల పాఠశాల సందర్శన



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆకస్మిక మరణాలు, వాటికి గల కారణాలు తెలుసుకోవడానికి మంగళవారం పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్‌తో పాటు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సందర్శించారు. పాఠశాలలో పరిసరాలను, వంట గది పరిశీలించడం, మరుగుదొడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించడం జరిగింది. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను పరిశీలించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. పాఠశాల సందర్శన అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఏ పి.ఒ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

## జీఎస్టీ 2.0పై ఎమ్మెల్యే సత్యప్రభ ప్రచారం



ప్రత్తిపాడు (చైతన్యరథం): ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో జీఎస్టీ 2.0 నూతన విధానంపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జీఎస్టీ 2.0 నూతన విధానం ద్వారా వినియోగదారునికి కలిగే ప్రయోజనాలపై ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ ఎన్డీయే కూటమి శ్రేణులతో కలిసి ఈ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా జీఎస్టీ 2.0 నూతన స్లాబ్ విధానం ద్వారా ఎలక్ట్రికల్ వస్తువులు, నిత్యావసర వస్తువులపై 28 శాతం నుండి 18 శాతానికి, 18 శాతం నుండి 5 శాతానికి వస్తు సేవలపై పన్ను తగ్గించడం జరిగింది ప్రజలకు వివరించారు. జీఎస్టీ 2.0 నూతన విధానంపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన పైడితల్లి సిరిమానోత్సవం



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు.

**సిరిమానోత్సవంలో స్వల్ప అపశ్రుతి**

పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది.



**అమ్మవారిని దర్శించుకున్న గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు**

విజయనగరంలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు తన కుటుంబసభ్యులతో వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జిల్లా కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భబిత దర్శించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి భక్తులుబారులు తీరారు.

## జీఎస్టీ తగ్గింపు పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్

● ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ వచ్చిందని, కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక మెయిన్ రోడ్ నందు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించి గత ప్రభుత్వ కాలంలో ఉన్న ధరలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 విధానం తర్వాత వస్తువులు లభిస్తున్న ధరలతో పోల్చి ప్రజలకు వివరించి కరపత్రాలను అంద చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... కొత్త జీఎస్టీ విధానం అమలుతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి, సాధారణ ప్రజల జీవనంలో ఊరట కలుగుతోందని, జీఎస్టీ సంస్కరణకు దేశంలో మద్దతిచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, జీఎస్టీ తగ్గింపుతో వ్యాపారులకు అమ్మకాలు పెరిగాయని, ప్రతి సామాన్య కుటుంబానికి 15,000 వేల రూపాయలు ఆదా జరుగుతుందని, రోజువారి ఉపయోగించే ప్రతి వస్తువుపై జీఎస్టి తగ్గించడం జరిగిందని, ప్రజలందరూ ఈ జీఎస్టీ 2.0 ద్వారా అందుతున్న లాభాలను వినియోగించుకోవాలని, అలాగే ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, దంగేటి సతీష్, పంతాడి రాజు, నల్లూరి శ్రీనివాస్, మెంటరావు, అమన్ జైన్, అమలకంటి బలరాం, రెడ్డన్న సత్తిబాబు, కోడూరు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## సరైన ప్లేసులో సరైన వ్యక్తిని కూర్చోబెడితే అభివృద్ధి సాధ్యపడుతుంది

●మెజార్టీ కౌన్సిల్ సభ్యులు సూచించిన మంత్రి ఉమామహేశ్వరిని గంటచైర్‌పర్సన్‌గా నియమించాం

●అభివృద్ధి పనులు కోసం గత ఛైర్‌పర్సన్ ఒక్క అప్రూవల్ కూడా ఇవ్వలేదు

●మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం (చైతన్యరథం): తీసరైన ప్లేసులో సరైన వ్యక్తిని అధికారంలో కూర్చోబెడితే మన ప్రాంతం, మన వార్డు, మన వీధి అభివృద్ధి జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరగాల్సిన సమావేశం నుంచి చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి వాకౌట్ చేసి వెళ్లిపోవడంతో మెజార్టీ కన్సిల్ సభ్యులు సూచించిన మేరకు చైర్ పర్సన్‌గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకున్నారు. ఈ మేరకు సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ... ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వాక్ అవుట్ చేయడంతో మున్సిపల్ రూల్స్ ప్రకారం సీనియర్ కౌన్సిల్ సభ్యులు సూచించిన మేరకు ఒక గంటపాటు చైర్మన్గా మంత్రి ఉమామహేశ్వరిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గత వైసిపి పాలన ఐదేళ్లలో మున్సిపల్ చైర్ పర్సన్ అభివృద్ధి పనులు కోసం ఒక్క అప్రూవ్ కూడా ఇవ్వలేదని, దీనివల్ల వార్డుల్లో అనేక సమస్యలు పేరుకు పోయాయని అన్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో ఒక గంటపాటు ఎన్నికైన చైర్‌పర్సన్ మంత్రి ఉమామహేశ్వరి పట్టణంలో నాలుగు సీసీ రోడ్లు, 3 కాలువలు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల కోసం అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉమామహేశ్వరి చైర్‌పర్సన్ గా గంటపాటు కూర్చున్న వ్యవధిలో మున్సిపాలిటీకి 60 లక్షల రూపాయల అభివృద్ధి నిధులను తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యక్తి వాకౌట్ చేసి వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని, గత మూడు సమావేశాలకు పాత చైర్పర్సన్ బోను గౌరీశ్వరి ఇదే మాదిరి వాకౌట్ చేశారని, వైసిపి ప్రజా ప్రతినిధులకు ఇది అలవాటుగా మారిందని అన్నారు. వచ్చే సమావేశంలో కూడా ఆమె వాకౌట్ చేస్తే ఆ సమావేశంలో మంత్రి ఉమామహేశ్వరి చైర్‌పర్సన్‌గా కొనసాగుతారని అన్నారు. మనం పార్వతీపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి తప్ప అడ్డుపడకూడదని, ఈ విషయాన్ని వైసిపి ప్రజాప్రతినిధులు గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## వాల్మీకి రామాయణ కావ్యాన్ని అందించి మేలు చేశారు

**●నిజజీవితంలో రామాయణం అనుసరణీయం : ఎమ్మెల్యే యార్లగడ్డ**

గన్నవరం (చైతన్యరథం): శ్రీరాముని జీవిత చరిత్రను రామాయణ రూపంలో మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి సమాజానికి ఎంతో మేలు చేశారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... శ్రీరాముని జీవిత చరిత్రను రామాయణ కావ్యంగా మలిచి ప్రపంచానికి అందించటం ద్వారా ప్రజలకు నైతిక, మానవీయ, సామాజిక, విలువలు పెంపొందించడంలో వాల్మీకి ఎంతగానో తోడ్పడ్డారని ప్రశంసించారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు మహారాజు పదవిని తృణప్రాయంగా త్యజించి అడవుల్లో కేగిన ఘన చరిత్రను, ఎన్నికష్టాలు ఎదురైనా సోదరుని బాటలో నడిచిన లక్ష్మణుడి సోదర వాత్సల్యాన్ని చక్కగా వివరించటంతోపాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ఇదే రీతిగా మెలగాలని సమాజానికి చాటారని పేర్కొన్నారు. నిజజీవితంలో రామాయణం అనుసరణీయమని ఈ గాథ ప్రభావం భారతీయులందరూపై ఉంటుందని ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు.

## కల్తీమద్యంపై విషప్రచారం చేస్తున్న జగన్

**●మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి**



పల్నాడు (చైతన్యరథం): "తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడని, ప్రజాసమస్యల పరిష్కారంలో, వారికి అందించే సంక్షేమ పథకాల్లో కూటమి ప్రభుత్వం ఎంత చురుగ్గా పనిచేస్తోందో, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే, ప్రజలకు చెడుచేసే ఎటువంటి ఘటనలు, అంశాలపై అయినా అంతే వేగంగా స్పందిస్తోందని, తర, తమ బేధాలు లేకుండా ప్రజలకు కీడు చేసేవారిని కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పలుమార్లు నిరూపించుకుందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై కూడా ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది. జగన్ అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టింది. కల్తీ మద్యం తయారీ కేసులో 14 మంది పాత్ర ప్రమేయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ, 10మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీనేతలైన జయచంద్రారెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. నిజానిజాలు బహిర్గతం కాకముందే వారి పేర్లు కల్తీమద్యం వ్యవహారంలో బయటకు వచ్చినవెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంత జరిగినా జగన్మోహన్‌రెడ్డి తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలడం లేదు. 2022లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో సంభవించిన కల్తీమద్యం మరణాలకు ఎవరు కారకులో, నాడు జరిగిన ఘటనపై ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఏం చర్యలు తీసుకున్నాడో, తన చేతికి మట్టి అంటకుండా నిజాలను ఎలా కప్పెట్టాడో ఆయనే ఇప్పుడు ఒకసారి ప్రజలకు చెబితే బాగుంటుంది. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటాయని దానికి నిదర్శనం ఆరోపణలు వచ్చిన వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, తప్పు చేస్తే మన తన అనే తారతమ్యం లేకుండా చర్యలు తీసుకుంటుందని అందుకు ఉదాహరణ సోషల్ మీడియాలో భారతి పట్ల తప్పుగా మాట్లాడిన కిరణ్ కావచ్చు, ఈరోజు మీరు చెబుతున్న కల్తీ మద్యం విషయంలో జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడుపై ఇప్పటికే సస్పెండ్ చేసి విచారణ చేపడుతుందన్న విషయం తెలుసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో ప్రజారంజక పాలన : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందని, సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు నగరంలోని తొమ్మిదో డివిజన్ సుద్దపల్లి డొంక యాదవ బజారు 2/7, గణేష్ నగర్ 2వ లైనులో రూ. 84 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నగరాన్ని నరకంగా మార్చారని మండిపడ్డారు. యూజీడీ పనులు ఎక్కడికక్కడ వదిలేయడంతో పాదచారులు సైతం బయటికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఏ వీధికెళ్లినా గుంతలమయమేనని విమర్శించారు. అలాంటి పరిస్థితి నుంచి గుంటూరు నగరాన్ని అద్దంలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు బయటికి పోయేందుకు సమగ్ర ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టామని తెలిపారు. సుమారు 40 ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న మొండి గేటు వద్ద సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. వెంట్ వే నిర్మాణ పనులు వేసవిలో ప్రారంభిస్తామని, తద్వారా మురుగు సమస్య శాశ్వత పరిష్కారమవుతుందని వెల్లడించారు. అంతర్గతంగా ప్రతి ప్రాంతంలో మురుగు కాలువలు నిర్మిస్తున్నామని, రోడ్లు వేయిస్తున్నామని తెలిపారు.

# ఎస్సీ నియామకాల్లో సీఎం చంద్రబాబు ఛాంపియన్

**●డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు**

**●శిక్షణ తరగతులను సందర్శించి మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): నవ్యాంధ్ర, ఉమ్మడి రాష్ట్రం గణాంకాలు తీసుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ నియామకాల్లో ఛాంపియన్ అని కొనియాడారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు దాకా ఇప్పటి వరకు 14 డీఎస్సీలు నిర్వహించారని, అందులో అత్యధిక ఉపాధ్యాయ నియామకాలు జరిపింది సీఎం చంద్రబాబు అని చెప్పారు. 14 సార్లు డీఎస్సీ నిర్వహించి 1,96,619 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు. డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు వినుకొండ మండలం విఠంరాజుపల్లె సమీపంలోని శ్రీ వివేకానంద బీఈడీ కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం శిక్షణ తరగతులను సందర్శించారు. ఈ నెల 13న కొత్త ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరనున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా కూడా జన్మభూమి స్ఫూర్తితో పనిచేయాలని, ఏ ప్రభుత్వం ఇచ్చినా వాగ్దానాలే అని, ఉద్యోగాలు ఇచ్చింది మాత్రం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమేనని వెల్లడించారు. రికార్డు సమయంలో పూర్తి చేసిన డీఎస్సీ ప్రక్రియలో ఎన్నో సవాళ్లు ఇబ్బందులు వచ్చినా... చిన్న పొరపాట్లు, అవినీతి తావు లేకుండా ప్రతిభ ఆధారంగా నియామకాలు చేపట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 2019 ముందు ఏటా డీఎస్సీ అన్న జగన్ అయిదేళ్లలో ఒక్క టీచర్ నియామకం కూడా చేయలేదన్నారు. అందుకే అతడు మోసానికి కేరాఫ్ అని ప్రతిఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇదే సమయంలో సమాజంలో విద్యార్థుల్లో జన్మభూమి స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత గురువులపై ఉందని, దేశ భక్తులను తయారుచేయాల్సిన బాధ్యత కూడా వారిదే అన్నారు. విద్యార్థినీ విద్యార్థులను మానసికంగా బలోపేతం చేసేలా తీర్చిదిద్దే బాధ్యత గురువులపైనే ఉందన్నారు. మంచి వ్యక్తులు పరిపాలన చేసినప్పుడే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, దోచుకునే వాళ్లు వస్తే రాష్ట్రానికి చాలా ప్రమాదమని, దోచుకున్న వేల కోట్ల సంపదను నలుగురైదుగురు మాత్రమే అనుభవిస్తారని, అదే సంపదను సృష్టించి చంద్రబాబు లాగా పేదలకు పంచితే పేదరిక నిర్మూలనకు, పేద విద్యార్థుల చదువుల కోసం ఉపయోగపడుతుందన్నారు. ఒకప్పుడు బదిలీల కోసం ఉపాధ్యాయులంతా జడ్పీ ఛైర్మన్, మండల పరిషత్ అధ్యక్షుల చుట్టూ తిరిగేవారని, ఉపాధ్యాయులు రాజకీయ నాయకుల చుట్టూ తిరగడం ఏంటని వాళ్ల ఆత్మగౌరవానికి గౌరవం ఇవ్వాలని కౌన్సెలింగ్ విధానం తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు వారిని జీవీ ఆంజనేయులు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## రేషన్ పంపిణీలో అక్రమాలకు తావులేదు : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో రేషన్ పంపిణీ వ్యవస్థపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ సరఫరా, లబ్ధిదారుల వివరాలు, డీలర్ల పనితీరు, నియమ నిబంధనల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 95 రేషన్ షాపులు ఉన్నాయి. ప్రతి షాపు తన పరిధిలో ఉన్న లబ్ధిదారులందరికీ సమయానికి సరుకులు అందించాలి. ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వారి హక్కుగా ప్రభుత్వ సరుకులు తప్పక అందాలి, ఇది అధికారుల బాధ్యత, డీలర్ల కర్తవ్యం" అని స్పష్టం చేశారు. ఎవరైనా రేషన్ పంపిణీ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. నాకు ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా, నేను నేరుగా అధికారులను ప్రశ్నిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. కొందరు రేషన్ షాపులను వ్యాపార సంస్థల్లా నడుపుతున్నారు. ఇలాంటి ప్రవర్తన అస్సలు సహించం. డీలర్లు సిండికేట్‌లా వ్యవహరించడం కుదరదు. ప్రతి డీలర్ తన పరిధిలో ఉన్న ప్రజలకే సేవ చేయాలి. అవకతవకలకు తావు లేకుండా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం ప్రభుత్వం పై నిలబెట్టడం మనందరి బాధ్యత. ఇక నుంచి గుంటూరు పశ్చిమలో రేషన్ పంపిణీ సమస్యలు రాకుండా కఠిన పర్యవేక్షణ ఉండాలి. నవంబర్ నెల నుండి ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.

**చాకలికుంటను పరిరక్షిస్తాము**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 36వ డివిజన్ లో ఉన్న చాకలికుంట ఆక్రమణలకు గురయ్యిందని, వెంటనే సర్వే జరిపి ఈ కుంటను పరిరక్షించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి టౌన్ ప్లానింగ్ అధికారి నారాయణ స్వామిని ఆదేశించారు. అదే విధంగా కొండయ్య కాలనీలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.

## కార్యకర్త పాడె మోసిన మంత్రి కొల్లు రవీంద్ర



గొడుగుపేట (చైతన్యరథం): మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని బందరు కోటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బొర్రా వెంకటేశ్వరరావు అంత్యక్రియలలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. పాడెమోసి నాయకుడికి ఘనంగా నివాళులర్పించారు. బొర్రా వెంకటేశ్వరరావు సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా పాడెమోసి వెంకటేశ్వరరావుపై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నకిలీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వం కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి మద్యం స్కాం బయటపడుతుండడంతో, దానిని దాచిపెట్టేందుకు వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపారు. కల్తీ మద్యం బయటపడగానే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి విషయం వెళ్లిన వెంటనే సంబంధిత నియోజకవర్గ ఇన్‌చార్జిని పార్టీ నుండి సస్పెండ్ చేసిన దమ్ము తెలుగుదేశం పార్టీకి ఉంది. తప్పు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకునే ధైర్యం కూటమి ప్రభుత్వానికి ఉంది. జగన్ మోహన్ రెడ్డి దగ్గర ఆ ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాల్లో తన పార్టీ నాయకులు చేసిన తప్పులకు ఎన్ని సస్పెన్షన్‌లు ఇచ్చారు? అని సాయి కృష్ణ ప్రశ్నించారు.

# ఏపీలో కారవాన్ టూరిజం... ఇక పర్యాటకం పరుగులే



విజయవాడ (చైతన్యరథం): కారవాన్ రాకతో ఏపీలో పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కబోతుంది. సాంప్రదాయ పర్యాటకానికి కొత్త హంగులు జోడించి టూరిస్టులను ఫిదా చేసేందుకు కూటమి సర్కార్ కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా కారవాన్లు కొనుగోలుచేసేవారికి ట్యాక్స్ మినహాయింపులతో పాటు కారవాన్ పార్కులకు ప్రోత్సహకాలు అందించనుంది. ఫైవ్ స్టార్ హోటల్ లాంటి బస్సులను ఏర్పాటుచేసి టూరిస్ట్ డెస్టినేషన్లకు నడిపితే డెవలప్‌మెంట్ హైవేపై ఏపీ టూరిజం రయ్‌రయ్‌మని దూసుకుపోవడం ఖాయమంటోంది సర్కార్. పాలసీలో బాగంగా కారవాన్లు కొనుగోలు చేసేవారికి ట్యాక్స్ మినహాయింపులు అందిస్తారు. ఇక కారవాన్ బస్సుల్లో ఉండే వసతులు చూస్తే కెవ్వు కేక అనాల్సిందే! కారవాన్ టూరిజానికి ఏపీ కేబినెట్ అలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందో లేదో విశాఖలో కారవాన్ బస్సు సిద్ధంగా ఉంది. విశాఖకు చెందిన శివాజీ తన ముగ్గురు స్నేహితులతో కలిసి రూ. 1.4 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న ఈ వాహనాన్ని.. **ఏపీటీడీసీ**తో ఒప్పందం చేసుకొని పర్యాటకులకు అందుబాటులోకి తెస్తున్నారు. ఈ కారవాన్‌లో లగ్జరీ సిటింగ్, బెడ్లు, ఫ్రిజ్, వాష్ రూమ్, ఓవెన్ సదుపాయాలు ఉన్నాయి. ఏపీ, వైఫై, టీవీ వంటి సౌకర్యాలు ఉంటాయి. ప్రత్యేకంగా పిల్లల కోసం ఒక బంకర్ బెడ్‌ను ఏర్పాటు చేశారు.

# కల్తీమద్యం ఘటనను రాజకీయం చేయడం దుర్మార్గం

**●జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 27 మంది మరణిస్తే... సాధారణ మరణాలని మాట్లాడిన వ్యక్తి జగన్**

**●కల్తీమద్యం ఘటనపై ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది : మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో కల్తీ మద్యం తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు, లక్షలాది మంది ఆరోగ్యం దెబ్బతింది. తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడు. ప్రజాసమస్యల పరిష్కారంలో, వారికి అందించే సంక్షేమ పథకాల్లో కూటమి ప్రభుత్వం ఎంత చురుగ్గా పనిచేస్తోందో, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే, ప్రజలకు చెడుచేసే ఎటువంటి ఘటనలు, అంశాలపై అయినా అంతే వేగంగా స్పందిస్తోంది. తర, తమ బేధాలు లేకుండా ప్రజలకు కీడు చేసేవారిని కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పలుమార్లు నిరూపించుకుందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడారు. 'తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై కూడా ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది. జగన్ అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టింది. కల్తీ మద్యం తయారీ కేసులో 14 మంది పాత్ర ప్రమేయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ, 10మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీనేతలైన జయచంద్రారెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అన్నమయ్య జిల్లా టీడీపీ ఇన్ ఛార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, టీడీపీ నాయకుడు కట్టా సురేంద్ర ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇది ప్రభుత్వం, పార్టీ నిబద్ధతకు నిదర్శనం. కల్తీ మద్యంపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. సాక్షి పత్రిక, సోషల్ మీడియాలో జగన్ రెడ్డి కల్తీ మద్యాన్ని తానే కనిపెట్టినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. విజయవాడలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సంబంధిత బార్‌లో కల్తీ మద్యం తాగి గతంలో ఆరుగురు మరణించినప్పుడు జగన్ ఎందుకు ఆయనను సస్పెండ్ చేయలేదు? కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు? కల్తీ మద్యం మాఫియాలో జగన్ రెడ్డి భాగస్వాములు కాబట్టి. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ప్రముఖ ల్యాబ్‌లు నిర్ధారించినప్పటికీ, జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు? ఎందుకంటే కల్తీ మద్యం మాఫియాలో భాగస్వామ్యం కాబట్టి. జగన్ హయాంలో జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 27 మంది పేదలు మరణిస్తే, చర్యలు తీసుకోకుండా, అసెంబ్లీ సాక్షిగా నెలకు 60–70 మంది చనిపోవడం సాధారణమని, ఇవి సాధారణ మరణాలని మాట్లాడిన వ్యక్తి జగన్... ఇప్పుడు కల్తీ మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. జగన్ ఐదేళ్ల పాలనలో విషపూరిత మద్యం తయారు చేసి రూ.3500 కోట్లు కొల్లగొట్టారు. ఈ మద్యం వల్ల నరాల వ్యాధులు, కిడ్నీ, కాలేయ వ్యాధులతో 30,000 మంది పేదలు మరణించారు, 35 లక్షల మంది ఆరోగ్యం దెబ్బతింది. జగన్ పాలనలో 40 లక్షల బెల్ట్ షాపులు నడిచాయి. కానీ, మద్యం అక్రమ సరఫరాను అడ్డుకునేందుకు ప్రభుత్వం గతంతో పోలిస్తే మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. తప్పు చేస్తే ఎంతటి వారికైనా వదిలే ప్రసక్తే లేదు అనే విధంగా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.' అని మోహనకృష్ణ పేర్కొన్నారు.

# కృష్ణమ్మ నింపింది ఆనందం : ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర (చైతన్యరథం): కృష్ణమ్మ రాకతో మడకశిర ప్రాంతం పులకించిపోతోంది. హంద్రీనీవా కాలువ ద్వారా వచ్చిన కృష్ణా జలాలతో మండలంలోని మణూరు చెరువు నిండడంతో సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి.. కృష్ణా జలాలకు హారతి ఇచ్చారు. బోటులో చెరువులో విహరించారు. అనంతరం వారు.. రైతులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ చిత్రపటాలతో చెరువులోకి దిగి, ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో హంద్రీనీవా కాలువలు నిర్వీర్యం చేశారన్నారు. కాలువల్లో మరమ్మతులు పూర్తి చేసి, చివరి నియోజకవర్గాలకు కూడా నీరివ్వడం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపిన తర్వాత సీఎం వచ్చి జలహారతి ఇస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన చైర్మన లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సీఐ హిమబిందు బదిలీ

ములకలచెరువు: అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిశోర్ కుమార్కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు.

# సోమిరెడ్డి చొరవతో మూడేళ్ల నిరీక్షణకు ముగింపు

**●పొదలకూరులో ఎస్టీ సర్టిఫికెట్ల తిరిగి జారీ**

**●వైసీపీ పాలనలో నిలిచిన ధ్రువీకరణ పత్రాల ప్రక్రియ**

**●మొదటి విడతలో 100 మందికి పైగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు**



సర్వేపల్లి (చైతన్యరథం): మూడేళ్ల విరామం తర్వాత ఎస్టీ ధ్రువీకరణ పత్రాల జారీ మళ్లీ ప్రారంభం కావడంతో పొదలకూరులోని ఎస్టీ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. అనేక ఏళుగా పొదలకూరులో నివాసం ఉంటున్న ఎస్టీ కుటుంబాలు గత వైసీపీ హయాంలో తీవ్రంగా నష్టపోయాయి. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యంతో కుల ధ్రువీకరణ పత్రాల జారీ నిలిపివేయబడింది. జిల్లా వ్యాప్తంగా సర్టిఫికెట్లు ఇవ్వబడుతుండగా, పొదలకూరులో మాత్రం అర్హులైనవారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది. బాధితులు అప్పటి ప్రజాప్రతినిధులను పలుమార్లు కలిసినా న్యాయం జరగకపోవడం వల్ల అసంతృప్తి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎస్టీ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని ఆయన జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, విచారణ అనంతరం అర్హులందరికీ ఎస్టీ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. తొలి విడతగా 100 మందికి పైగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు జారీ చేయగా, వాటిని ఎమ్మెల్యే సోమిరెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు, వైసీపీ హయాంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తమకు సర్టిఫికెట్లు జారీ కాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఇప్పుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారి సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడంతో, ఆయనకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. చివరికి, పొదలకూరు ఎస్టీ కుటుంబాలకు న్యాయం జరగడంతో, వందలాది కుటుంబాల్లో హర్షాతిరేకం నెలకొంది. అధికారులు మిగిలిన అర్హులకూ త్వరలో సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

# అందరికీ కార్పొరేట్ తరహాలో వైద్యం

## అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**●గత 15 నెలల కాలంలో వైద్య సేవలు మరింత మెరుగుపడ్డాయి**

**●సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్**

**●14 మందికి 9.05 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): సామాన్య నిరుపేదలకు కూడా కార్పొరేట్ తరహాలో వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో ఆయన నియోజకవర్గానికి సంబంధించిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 14 మంది లబ్దిదారులకు 9 లక్షల 5 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి వైద్యాన్ని చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసే విధంగా... చర్యలు తీసుకుందన్నారు. ఇప్పటికే ఈ 15 నెలల కాలంలో వైద్య రంగానికి ప్రభుత్వం చాలా ఖర్చు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని... సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మందికి సహాయం అందించినట్లు చెప్పారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

కమలాపురం (చైతన్యరథం): కమలాపురం మండలం, కోగటం గ్రామంలో రూ.3 కోట్లకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ గ్రామానికి చెందిన ఒక కుటుంబం 45 ఏళ్లుగా పాలించినా అభివృద్ధి పనులు ఏమీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే రూ. 6 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు కోగటంలో రూ.1.66 కోట్లతో సీసీ రోడ్డు, గ్రామపంచాయతీ భవనానికి రూ.32 లక్షలు, రూ.50 లక్షలతో షాది ఖానా రూ.31 లక్షలు చిన్నరెడ్డిపల్లెకు, రూ.22 లక్షలతో కంచన్నగారిపల్లెకు సీసీ రోడ్లు మూడు నెలల్లో వేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి రూ.8వేల కోట్ల రూపాయల భారం పడింది

**●సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**●లైబ్రరీ భవనం ప్రారంభం, అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల పరిశీలన**




రాప్తాడు (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆమె రాప్తాడులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాల్మీకి జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా పాఠశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలన్నారు. జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రాప్తాడు మండలం కేంద్రం ఉండే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని.. త్వరలోనే ఇక్కడ క్యాంటీన్ ప్రారంభం కావాలని ఆమె కాంట్రాక్టర్లకు సూచించారు.

# గొప్ప ఆదికవి వాల్మీకి మహర్షి : ఎమ్మెల్యే పల్లె

**●పుట్టపర్తిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**



పుట్టపర్తి (చైతన్యరథం): వాల్మీకి మహర్షి గొప్ప రచయిత ఆది కవి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం షాదిమహల్‌లో మంగళవారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్లు, వాల్మీకి కుటుంబ సభ్యులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి గొప్ప ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేకతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని కులాలను మతాలకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. 7000 సంవత్సరాల క్రితం వాల్మీకి రచించిన రామాయణ కావ్యం ఇప్పటికీ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. బోయ కుటుంబంలో జన్మించిన రత్నాకర్ తనజీవితమలో ఒక వేటగాడిగా, ఒక దొంగగా.. ఆ తర్వాత ఒక వాల్మీకి మహర్షిగా జీవితాన్ని మార్చుకున్నాడని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యంలో రామునికి హనుమంతుడు ఒక మంచి స్నేహితుడిగా విశ్వస్వనీయుడిగా ఎలా ఉండాలో తెలియజేశారు. అలాగే రాముడు లక్ష్మణుడు సోదరులుగా కలసి మెలసి జీవితాన్ని ఎలా కొనసాగించాలో ప్రతి సోదరులకు ఒక మార్గదర్శిగా నిలిచారు. శ్రీరాముడు ఆయన సతీమణి సీత నిజ జీవితంలో భార్య ఎలా ఉండాలి భర్త ఏ విధంగా ఉండాలో ఈ రామాయణ కావ్యం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా రామాయణం నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం తనకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అందుకు వాల్మీకి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి యుగ పురుషుడని కొనియాడారు. రామాయణంలో శ్రీరామచంద్రుడి పాలన ఎలా సాగిందో వాల్మీకి మహర్షి రామాయణ కావ్యం ద్వారా సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చారన్నారు.

# రాష్ట్రంలో నూతన బీసీ గురుకులాల ఏర్పాటు : మంత్రి సవిత

**కర్నూలులో ఘనంగా వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం**

కర్నూలు (చైతన్యరథం): రాష్ట్రంలో మరిన్ని నూతన బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి అధిక ప్రాధాన్యమిస్తోంది, దీనిలో భాగంగా బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. వాల్మీకులకు ఎస్టీలో చేర్చేలా కృషి చేస్తామని మంత్రి సవిత ప్రకటించారు. మంగళవారం మహర్షి వాల్మీకి జయంత్యోత్సవాన్ని స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... వాల్మీకి రామాయణం రచించి సమాజానికి సన్మార్గాన్ని చూపుతోందన్నారు. వాల్మీకి మహర్షి వాల్మీకులకు మాత్రమే సొంతం కాదని ప్రపంచానికే సొంతమన్నారు. వాల్మీకి రామాయణం ప్రపంచ ప్రఖ్యాతగాంచిందన్నారు. రామాయణం కేవలం మత గ్రంథం మాత్రమే కాదని కుటుంబ విలువలు, నైతిక విలువలు బోధిస్తూ, సమాజ నిర్మాణానికి దిక్సూచిగా పనిచేస్తోందని అన్నారు. భార్యాభర్తలు, అన్న దమ్ముల మధ్య సఖ్యత గురించి, రాజ్య పరిపాలన ఎలా చేయాలో రామాయణం చదివితే చాలని విదేశీయులు సైతం భావిస్తుంటారన్నారు.



**వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తాం...**

వాల్మీకుల అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. వాల్మీకులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధే టీడీపీ ధ్యేయమన్నారు. ఎందరో వాల్మీకి సామాజిక వర్గ నేతలకు మంత్రిగా ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఇతర ప్రజాప్రతినిధులుగా సీఎం చంద్రబాబునాయుడు అవకాశమిచ్చారన్నారు.

**మరిన్ని బీసీ గురుకులాల ఏర్పాటు**

బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నామన్నారు. ఇందుకు ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీగా ఉంటుందన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన బీసీ అభ్యర్థులు 250 మంది వరకూ టీచర్లగా నియమితులయ్యారన్నారు. ప్రతి బీసీ ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు బస్తిపాటి నాగరాజు, అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు దేవేంద్రప్ప, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూలనాగరాజు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులు తొలగించాలి : సప్తగిరి

చిత్తూరు (చైతన్యరథం): టీడీపీ కార్యకర్తలపై 2019-2024 మధ్య నమోదైన తప్పుడు కేసులను వెంటనే తొలగించాలని, చిత్తూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తుషార్ దూదిని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కోరారు. చిత్తూరు జిల్లాలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయి, లాటరీ టిక్కెట్ల వ్యాపారాన్ని సైతం ఉక్కుపాదంతో తొక్కేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ వ్యాపారులు, ఆటో ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న దందాలను పూర్తిగా నిషేధించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న హోంగార్డుల నియామకం, డీజిల్ మాఫియా, కల్తీ మద్యం, అక్రమ మైనింగ్ వంటిపై చర్యలు తీసుకోవాలంటూ సప్తగిరి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు.



# మెడికల్ కళాశాలపై వైసీపీ డైవర్స్ రాజకీయాలు : ఎంపీ బైరెడ్డి శబరి

నందికొట్కూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మెడికల్ కళాశాలపై వైసీపీ డైవర్స్ రాజకీయాలు చేస్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యానించారు. ఈ నెల 16న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తుంటే అదేరోజు వైసీపీ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ అంటా హడావిడి చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చేయడం దుర్మార్గమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పీపీపీ పద్ధతిలోనే మెడికల్ కళాశాల నిర్మాణం, ఆధునిక వైద్యం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత వైసీపీ జగన్ అసమర్ధత పాలనపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే జగన్ ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ బైరెడ్డి శబరి హెచ్చరించారు.



# వాల్మీకులకు మొదటి నుంచి న్యాయం చేసింది టీడీపీ మాత్రమే

**●ఎస్టీ రిజర్వేషన్ కూడా త్వరలో సాధ్యమవుతుంది.. టీడీపీ నాయకులు**

**●అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు**

**●ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు ఘనంగా కార్యక్రమం**



అనంతపురం (చైతన్యరథం): వాల్మీకులకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది.. ఆ సామాజికవర్గానికి న్యాయం చేసింది తెలుగుదేశంపార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించి వాల్మీకి మహర్షి.. మానవాళికి ఒక సన్మార్గాన్ని సూచించారన్నారు. ఆదికవిగా ఆయన ఎప్పటికీ పూజ్యనీయులన్నారు. బోయలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎస్టీ జాబితా జగన్ చేసిన తప్పిదాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం దీనిపై పార్లమెంటులో తెలుగుదేశంపార్టీకి సంబంధించిన ఎంపీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారమవుతుందని స్పష్టం చేశారు.



## పుతిన్‌కు మోదీ ఫోన్..

### జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఫోన్ చేశారు. పుతిన్ 73వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చిరకాలం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వ్యక్తిగతంగా తమ మధ్య ఉన్న స్నేహం, ఇరుదేశాల పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలపై కూడా ఉభయులూ మాట్లాడుకున్నారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘాటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇంధనం, రక్షణ, అంతరిక్ష సహకారం, ఇరుదేశాల ప్రజల మధ్యనున్న మైత్రి సంబంధాలపై ఉభయ నేతలు చర్చించారు. న్యూక్లియర్ ఎనర్జీ, రక్షణ పరిశ్రమల భాగస్వామ్యం సహా పలు వ్యూహాత్మక ప్రాజెక్టులు ఊపందుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఇండియా-రష్యా వార్షిక సదస్సు**

ఇండియా-రష్యా 23వ వార్షిక సదస్సుకు పుతిన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానిస్తూ, ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నట్టు తెలియజేశారు. భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు పుతిన్ డిసెంబర్ 5-6 తేదీల్లో ఇండియాకు రానున్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో పుతిన్ ఇండియా పర్యటనకు రానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల కాలంలో మోదీ, పుతిన్ రెండుసార్లు సమావేశమయ్యారు. కజాన్‌లో జులైలో జరిగిన బ్రిక్స్ సదస్సులోనూ, చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులోనూ ఉభయనేతలు భేటీ అయ్యారు.

## దీపావళికి 12000 ప్రత్యేక రైళ్లు

దీపావళి, ఛట్ పూజ సీజన్ సమీపిస్తున్న వేళ దేశవ్యాప్తంగా ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. స్వస్థలాలకు చేరేందుకు, పండుగ సంబరాల్లో పాల్గొనేందుకు ప్రతిఒక్కరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సంతోషకరమైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ప్రయాణీకులకు అద్భుతమైన శుభవార్త ప్రకటించింది. పండుగ సీజన్‌లో సౌకర్యవంతమైన ప్రయాణం కోసం 12,000 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించారు. ఈ రైలు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణీకులు సులభంగా చేరుకునేలా చేస్తుంది. ఈ నిర్ణయం పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా చేస్తూ, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది.

**ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలి**

ఆన్‌లైన్‌లో ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా సులభంగా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. మీరు ప్రయాణించాల్సిన రైలు ఎంచుకుని చివరగా చెల్లింపును ఆన్‌లైన్‌లో జరిపి టికెట్‌ను బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు పూర్తయ్యాక మీ టికెట్ ధృవీకరణ అవుతుంది. ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేయడం కష్టం అయితే మీ సమీప రైల్వేస్టేషన్ కౌంటర్‌ను సందర్శించి టికెట్‌ను ఆఫ్‌లైన్‌లో కూడా బుక్ చేసు కోవచ్చు. అడ్వాన్స్ టిక్కెట్లను ముందే తీసుకోవచ్చు. దీపావళి, ఛట్ పూజ పండుగలు సమీపిస్తున్నందున ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు.

## ఏడాది తర్వాత కేజ్రీవాల్‌కు ప్రభుత్వ బంగ్లా

న్యూఢిల్లీ: ఏడాది కాలంగా అధికారిక నివాసం కోసం ఎదురుచూస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం అధికారిక బంగ్లా కేటాయించింది. ఆయన కోరినట్టు బీఎస్‌పీ అధినేత్రి మాయావతి నివసించిన బంగ్లాకు బదులుగా సెకెండ్ లార్జెస్ట్ కేటగిరి కింద లోధి ఎస్టేట్ టైప్-7 బంగ్లాను కేటాయించింది. ఈ బంగ్లాలో ఇంతకుముందు మాజీ ఐపీఎస్ అధికారి, బీజేపీ నేత ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు. కేజ్రీవాల్ 2024 సెప్టెంబర్ 17న ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. నవంబర్ 4న ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని అధికారిక బంగ్లాను ఖాళీ చేసి ఆప్ పంజాబ్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిట్టల్ ఇంట్లో తాత్కాలికంగా ఉంటున్నారు. బంగ్లా కేటాయింపులో జరుగుతు న్న జాప్యంపై ఆయన ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కేటాయించిన బంగ్లాలో నాలుగు బెడ్‌రూమ్‌లు, పెద్ద లాన్‌లు, గ్యారేజీ, మూడు సర్వెంట్ క్వార్టర్లు, ఆఫీసు వసతి ఉన్నాయి.

# టూరిస్ట్ బస్సుపై కొండచరియలు

హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్పూర్ జిల్లాలో మంగళవారం ఘోరం జరిగింది. కొండ చరియలు ఒక ప్రైవేటు టూరిస్ట్ బస్సు మీద విరిగిపడి 18 మంది ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బస్సులో 30 నుంచి 35 మంది వరకు ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు 15 మంది మృత దేహాలు బయటకు తీశారు. మరికొందరు బస్సులో ఇంకా చిక్కుకుని ఉండగా, ముగ్గుర్ని సురక్షి తంగా బయటకు తీయగలిగారు. ఝండూతా ప్రాంతంలోని బల్లూ బ్రిడ్జ్ సమీపంలో ఈ ఘటన జరిగింది. మరోతన్ నుంచి ఘుమార్విన్ వెళుతున్న బస్సు ఈ ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న



**హిమాచల్‌లో 18 మంది మృతి**

రెస్క్యూ టీమ్‌లు, డిసాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖూ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగంతో సంప్రదించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహాయాలు అందిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# డీబీటీతో రూ.4.31 లక్షల కోట్లు ఆదా

ముంబై: వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మొత్తాల్ని డీబీటీ ద్వారా ఆయా లబ్దిదారులకు నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్న విషయం విదితమే. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి అక్షరాలా నాలుగు లక్షల 31 వేల కోట్లు ఆదా అయిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఈరోజు విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్ (GIFT)ను కూడా ప్రారంభించారు. ఈ ఆధునిక వ్యవస్థ విదేశీ కరెన్సీ లావాదేవీలను రియల్-టైమ్(తక్షణమే) ప్రాసెస్ చేసేందుకు పూర్తి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ముంబైలో విదేశీ కరెన్సీని సెటిల్ చేయడానికి 36 నుంచి 54 గంటలు పడుతుందని.. ఇవాళ ప్రారంభించిన



గిఫ్ట్ సెటిల్‌మెంట్ వ్యవస్థ(Global Finan cial Infrastructure for Foreign Currency Settlement System)తో ఈ సమయం చాలా ఆదా అవుతుందని తెలిపా రు. ఫలితంగా భారత్ ఇప్పుడు, హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన చేరిందని తెలిపారు.

**గిఫ్ట్ సిస్టమ్ అంటే ఏమిటి?**

ఇప్పటివరకూ భారత్‌లో ఉన్న బ్యాంకులు లేదా కంపెనీలు అమెరికా డాలర్లు, యూరోలు, యెన్ వంటి విదేశీ కరెన్సీల్లో లావాదేవీలు చేయాలంటే అవి ఇప్పటివరకు హాంకాంగ్, టోక్యో లేదా లండన్ బ్యాంకుల ద్వారా సెటిల్ చేసేవి. ఈ ప్రక్రియకు 36 నుంచి 54 గంటల సమయం పట్టేది. కానీ ఇప్పుడు గిఫ్ట్ సిస్టమ్ ద్వారా భారత్‌లోనే ఈ లావాదేవీలను రియల్ టైమ్‌లో (తక్షణమే) పూర్తి చేయొచ్చు.

**దీని ప్రయోజనాలు**

గిఫ్ట్ ట్రాన్సాక్షన్స్ ద్వారా భారత్ ఇప్పుడు హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన నిలిచింది. విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్స్‌లో సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయి. బ్యాంకులు, కంపెనీలు, ఇన్వెస్టర్లకు తక్కువ సమయంలో సులభమైన లావాదేవీలు జరిగే వీలు కలుగుతుంది. భారత్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ హబ్‌గా ఎదగడంలో ఇది కీలకం కానుంది.

# మీరు సగం.. మేము సగం.. బీహార్‌లో సీట్ల పంపకాలు!

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో ఎన్డీయేలో సీట్ల షేరింగ్ ఫార్ములాపై ఆసక్తి నెలకొంది. కీలక భాగస్వామ్య పక్షాలైన జేడీయూ, బీజేపీలు ఎక్కువ తక్కువల ప్రసక్తి లేకుండా సమంగా సీట్లు పంచుకుని సమష్టిగా పోటీకి దిగుతాయని ఆయా పార్టీ వర్గాల సమాచారం. ప్రస్తుతం సీట్ల షేరింగ్‌కు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, ఎన్ని సీట్లలో పోటీ చేస్తారనే దానిపై త్వరలోనే తుది నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. మొత్తం 243 సీట్లకు గాను 205 సీట్లను బీజేపీ-జేడీయూ సమంగా పంచుకుంటాయని, తక్కిన 38 సీట్లు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన లోక్ జన్‌శక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమత పార్టీకు కేటాయించనున్నాయని తెలుస్తోంది. చిరాగ్ పాశ్వాన్ ఎల్‌జేపీకి 25 సీట్లు, హెచ్‌ఏఎం నేత జితిన్ రామ్ మాంఝీకి 7 సీట్లు, ఉపేంద్ర కుష్వాహా ఆర్ఎల్ఎంకు 6 సీట్లు బీజేపీ ఆఫర్ చేసినట్టు చెబుతున్నారు. తమ పార్టీ నేతలకు నిర్దిష్ట నియోజకవర్గాలు కేటాయించాలని చిరాగ్ పాశ్వాన్ కోరుతుండటంతో చర్చలు కొనసాగుతున్నాయి. మరిన్ని సీట్లకు కూడా ఆయన పట్టుబడుతున్నారు. ఎల్‌జేపీకి మరిన్ని సీట్లు కేటాయిస్తే మాంఝీ, కుష్వాహాలకు తక్కువ కేటాయింపులు జరుగుతాయి. చిన్న భాగస్వామ్య పార్టీలకు సీట్లు




తగ్గితే వారికి రాజ్యసభ, లెజిస్లేటివ్ కౌన్సిల్ సీట్లు ఇస్తామని బీజేపీ ఆఫర్ చేసే అవకాశముందని చెబుతున్నారు.

ఎన్నికల కమిషన్ నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ ప్రక్రియను ప్రకటించింది. నవంబర్ 14న ఫలితాలు వెల్లడవుతాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22తో ముగియనుండటంతో ఈలోపు ఎన్నికలు పూర్తిచేయడం ద్వారా సజావుగా అధికార మార్పిడి జరిగేందుకు ఈసీ పట్టుదలగా ఉంది. బీహార్ తొలి విడత పోలింగ్ గ్రామీణ, వరద ప్రభావిత ప్రాంతాలతో సహా సెంట్రల్ బీహార్‌లోని 121 నియోజకవర్గాల్లో జరుగనుండగా, రెండో విడతలో 122 నియోజక వర్గాలకు పోలింగ్ జరుగుతుంది. ఈ విడతలో ప్రధానంగా సరిహద్దు ప్రాంతాలు ఉన్నాయి. నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే, ఆర్జేడీ సారథ్యంలోని 'ఇండియా' కూటమి మధ్య ప్రధాన పోటీ ఉండే అవకాశాలుండగా, ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' సైతం ఎన్నికల బరిలో ఉంది. తొలిసారి ఆమ్ ఆద్మీ పార్టీ సైతం బీహార్‌లోని 243 నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధమవుతోంది.

**125 సీట్లలో ఆర్జేడీ పోటీ..**

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి భాగస్వాముల మధ్య సీట్ల పంపకాలకు సంబంధించిన ఫార్ములా ఖరారైనట్టు సమాచారం. కూటమిలో సీనియర్ భాగస్వామిగా రాష్ట్రీయ జనతా దళ్ ఉండనుంది. సీట్ల కేటాయింపు ఫార్ములా ప్రకారం ఆర్జేడీ 125 సీట్లలో పోటీ చేయనుండగా, కాంగ్రెస్ 55 నుంచి 57 సీట్లలో పోటీ చేస్తుంది. వామపక్ష పార్టీలకు 35 సీట్లు కేటాయిస్తున్నారు. ముఖేష్ సాహ్ని వీఐపీ పార్టీకి 20 సీట్లు, పశుపతి పరస్‌కు 3 సీట్లు, జార్ఖండ్ ముక్తి మోర్చాకు రెండు సీట్లు కేటాయించనున్నారు. కాంగ్రెస్ 78 సీట్లు అడుగుతుండగా, 48 సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సుముఖంగా ఉన్నారు. దీంతో మధ్యేమార్గంగా కాంగ్రెస్‌కు 55 సీట్లు వరకూ కేటాయించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈసారి జేఎంఎం ఎంట్రీ ఇస్తోంది. జార్ఖండ్ సరిహద్దు ప్రాంతాల్లో పోటీకి సిద్ధమవుతోంది. జేఎంఎం ఎక్కువ సీట్లు అడుగుతున్నా 2 సీట్లు ఇచ్చే అవకాశం ఉంది.

# రివాల్వర్‌తో కాల్చుకుని హర్యానా ఏడీజీపీ ఆత్మహత్య

హర్యానా అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) వై.పూరన్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం. మంగళవారం ఆయన చండీగఢ్‌లోని తన ఇంట్లో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. తన ఇంటి బేస్‌మెంట్‌లో ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డట్టు సమాచారం. పోలీసు, ఫోరెన్సిక్ బృందాలు ఇప్పటికే ఏడీజీపీ ఇంటికి చేరుకున్నాయి. ఘటనపై దర్యాప్తు ప్రారంభించాయి. ఘటనకు సంబంధించిన సమాచారం తమకు అందిందని చండీగఢ్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కన్వర్‌దీప్ కౌర్ తెలిపారు. మధ్యాహ్నం



1.30 గంటల సమయంలో సెక్టార్ 11 పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందిందని చెప్పారు. 'ఐపీఎస్ అధికారి వై.పూరన్‌కుమార్ మృతదేహం ఆయన ఇంట్లో లభించింది. సీఎఫ్ఎస్ఎల్ బృందం ఘటనా స్థలానికి వెళ్లింది. దర్యాప్తు ప్రారంభమైంది. పోస్టుమార్టం తరువాత మిగతా విషయాలు తెలుస్తాయి. ఘటనా స్థలంలో ఎలాంటి సూసైడ్ నోట్ లభించ లేదు' అని ఎస్ఎస్‌పీ తెలిపారు. పూరన్ కుమార్ భార్య.. సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ పీ కుమార్. ఘటన జరిగిన సమయంలో ఆమె హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలో జపాన్ పర్యటనలో ఉన్నారు. హర్యానా కేడర్‌కు చెందిన పూరన్‌కుమార్‌కు మంచి పేరుంది. తన కెరీర్‌లో ఆయన అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు.

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్



జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ డెవోరెట్, జాన్ ఎం మార్టినిస్

భౌతికశాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ లభించింది. అమెరికాకు చెందిన జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ డెవొరెట్, జాన్ ఎం మార్టినిస్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్లో ఆవిష్కరణలకుగాను స్టాక్‌హోంలోని రాయల్ స్వీడిష్ అకాడమీ వీరికి ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్వర్క్‌తో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు ఇద్దరికి నోబెల్ దక్కింది. జాన్ జె హెూప్ఫీల్డ్, జెఫ్రీ ఈ హింటన్లు దీనిని స్వీకరించారు. మొత్తంగా 1901-2024 మధ్యకాలంలో 118సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్‌ను ప్రకటించగా.. 226మంది దీన్ని అందుకున్నారు. వీరిలో లారెన్స్ బ్రాగ్ 25ఏళ్ల వయసులోనే ఈ నోబెల్ అందుకున్న అతిపిన్న వయస్కుడిగా నిలువగా.. ఆర్థర్ అష్కిన్ 95 ఏళ్ల వయసులో నోబెల్ అందుకున్న వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. మరోవైపు సోమవారం (అక్టోబర్ 6న) వైద్యరంగంలో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు కొనసాగనుంది. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగంలో విజేతలను ప్రకటించనున్నారు. శుక్రవారం శాంతి బహుమతితోపాటు అక్టోబర్ 13న ఆర్థికశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్నవారి పేర్లను వెల్లడిస్తారు.

# అమెరికా.. ఇక కలేనా!?

- భారీగా తగ్గిన భారత విద్యార్థి వీసాలు
- ట్రంప్ ఇమిగ్రేషన్ పాలసీతో తంటా




మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో బంగారు భవిష్యత్తును తలుచుకుంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునే వారి సంఖ్య తగ్గిపోతోంది. ఆగస్టులో ఉన్నతవిద్య కోసం అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ వెల్లడించింది. ట్రంప్ చర్యల నేపథ్యంలో ఆగస్టులో విదేశీ విద్యార్థులకు జారీచేసే వీసాల్లో తగ్గుదల కనిపించింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే అమెరికాకు వచ్చే విద్యార్థుల సంఖ్య 19శాతం తగ్గింది. కరోనా మహమ్మారి తర్వాత ఇదే రికార్డుస్థాయి తగ్గుదల కావడం గమనార్హం. ఇక భారతీయ విద్యార్థుల విషయానికొస్తే 44 శాతమేర క్షీణత కనిపించింది. సాధారణంగా యూఎస్ విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యే ఆగస్టులో అమెరికా 3,13,138 విద్యార్థి వీసాలు జారీ చేసింది. గత ఏడాది ఇదే సమయానికి అగ్ర దేశానికి వెళ్లిన విద్యార్థుల సంఖ్యలో భారత్ ముందంజలో ఉండగా, ఈసారి ఆ సంఖ్య భారీగా తగ్గింది. మరోవైపు.. చైనా విద్యార్థులకు యూఎస్ 86,647 వీసాలు జారీ చేసింది. భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్యకంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. ఈ ఏడాది మేలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా వెట్టింగ్ కోసం వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో ఆ దేశ విదేశంగ శాఖ వెల్లడించింది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా? అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. అయితే తర్వాత వీసా ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ట్రంప్ హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలన్నీ అమెరికావెళ్లే భారతీయ విద్యార్థులపై ప్రభావం చూపిస్తున్నాయి.

# జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై అటాక్

- పాకిస్థాన్‌లో బలోచ్ రెబల్స్ దాడి
- పట్టాలు తప్పిన రైలు

పాకిస్థాన్‌లో బలోచ్ రెబల్స్ జాఫర్ ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా మరోసారి దాడికి పాల్పడ్డారు. సింద్-బలోచిస్తాన్ సరిహద్దులో సుల్తాన్‌కోట్ ప్రాంతంలో క్వెట్టావైపుగా రైలు వెళ్తోన్న సమయంలో పట్టాలపై ముందుగా అమర్చిన పేలుడు పదార్థాలను పేల్చి వేశారు. ఆ ధాటికి రైలు పట్టాలు తప్పింది. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. బలూచ్ రెబల్ గ్రూప్, బలూచ్ రిపబ్లిక్ గార్డ్స్ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకున్నాయి. ఈ ఏడాది జూన్‌లో సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద పేలుడు సంభవించింది. దాంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేసి అందులోని వందలమందిని బందీలుగా తీసుకొన్నారు. ఈక్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారులను హతమార్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు. పాక్‌లో బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) గ్రూప్ ఈ రైలును లక్ష్యంగా చేసుకోవడం వెనక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. ఈ రైల్లో తరచూ సైనిక దళాలను క్వెట్టానుంచి పంజాబ్‌కు తరలిస్తుంటారు. దీంతో మిలిటెంట్ గ్రూప్‌లకు ఈ రైలు టార్గెట్‌గా మారింది.

# సొంత ప్రజలనే చంపుకున్నారు!

మహిళా హక్కులు కాలరాయడంలో మీరే ఘనాపాటీలు

భద్రతామండలిలో పాక్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్

అంతర్జాతీయ వేదికగా భారత్‌పై బురదజల్లాలని ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో మహిళలు, శాంతిభద్రతలపై బహిరంగ చర్చ జరిగింది. ఈసందర్భంగా భారత్‌పై ఆరోపణలకు పాల్పడిన పాకకు బరాసలో శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా బుద్ధి చెప్పారు. సమావేశాల్లో పాక్ అధికారిణి సౌమా సలీమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ మహిళలు దశాబ్దాలుగా లైంగిక హింసకు గురయ్యారంటూ ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలను హరీష్ తీవ్రంగా ఖండించారు. ప్రతిసారి తమ దేశంపై నిందలు మోపేందుకు దాయాది దేశం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తప్పుబట్టారు. మహిళలు, శాంతిభద్రతల అజెండాల్లో తమ మార్గదర్శకాలు సరిగానే ఉన్నాయన్నారు. కానీ, సొంత ప్రజలపై బాంబులు వేసి పాక్ మారణహెూమానికి పాల్పడుతుందన్నారు. అలాంటి దేశం ప్రపంచదృష్టిని మరల్చేందుకు తమపై నిందలు మోపుతుందన్నారు. మహిళల హక్కులు కాలరాయడంలో పాక్‌కి దారుణమైన రికార్డులు ఉన్నాయన్నారు. ఈసందర్భంగా 1971లో పాక్ నిర్వహించిన ఆపరేషన్ సెర్చైట్ గురించి హరీశ్ ప్రస్తావించారు. పాక్ తన సొంత సైన్యం 4లక్షలమంది మహిళలపై సామూహిక అత్యాచారానికి అనుమతించిందన్నారు. పాక్ చేసే ప్రచారాన్ని నమ్ముతూ.. ప్రపంచం ఈ విషయాలన్నీ చూస్తూ ఉండిపోయిందన్నారు. నాడు తూర్పు పాకిస్థాన్‌లో బెంగాలీలను అణచివేసేందుకు ఆ దేశ సైన్యం ఈ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఆ సమయంలో లక్షలమంది మహిళలను నిర్బంధించి, దారుణంగా హింసించారు. ఈ పరిణామాలన్నీ 1971లో తూర్పు పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య పోరుకు కారణమయ్యాయి. భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారితీశాయి. భారత సైన్యం పాక్‌ను ఓడించడంతో బంగ్లాదేశ్ అవతరించింది. ఆ విజయానికి గుర్తుగా భారత్ ఏటా డిసెంబర్ 16న విజయ్ దివస్‌ను నిర్వహిస్తోంది.

# ఎక్కడ మొదలైందో అక్కడే ముగింపు

- ప్రస్తుత యుద్ధంతో మరింత బలపడ్డాం
- గాజా యుద్ధంపై నెతన్యాహు కీలక వ్యాఖ్యలు
- గాజా-ఇజ్రాయెల్ యుద్ధానికి రెండేళ్లు
- శాంతి ప్రణాళికపై ఈజిప్ట్‌లో మొదలైన చర్చలు



ఇజ్రాయెల్- గాజా మధ్య యుద్ధానికి రెండేళ్లు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఎక్కడ మొదలయ్యిందో.. అక్కడే ముగుస్తోందన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాతో యుద్ధం ముగించడానికి దగ్గరగా ఉన్నామన్నారు. అయినా.. హమాస్ ఇంకా నాశనం కాలేదని వ్యాఖ్యానించారు. గాజాలో ప్రారంభమైన యుద్ధం అక్కడే ముగుస్తోందన్నారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో ఇజ్రాయెల్ పనైపోయిందని అందరూ భావించారన్నారు. కానీ, ఊహించని విధంగా ఇంకా బలపడిందని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్ ఇంకా నాశనం కాలేదని, కానీ ఆ లక్ష్యాన్ని తాము త్వరలోనే చేరుకుంటామని నొక్కి చెప్పారు. అప్పుడు ఇజ్రాయెల్ మరింత బలమైన దేశంగా ఉద్భవిస్తుందని వెల్లడించారు. ఇక, ఇదే ఇంటర్వ్యూలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉన్న సంబంధంపై కూడా నెతన్యాహు మాట్లాడారు. వాషింగ్టన్, న్యూయార్క్‌ను చేరుకునే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేస్తోందని, అప్రమత్తంగా ఉండాలంటూ ట్రంప్‌ను హెచ్చరించారు.. 'మామూలుగా ఒక దేశం తనకు తాను మొదట ప్రాధాన్యం ఇస్తుంది. అమెరికా ఫస్ట్ అంటే ఒక్క అమెరికానే ఉంటుందని కాదు.. గ్రేట్ పవర్సుకు మిత్ర దేశాలు కావాలి. ఇజ్రాయెల్ అనేది యుద్ధరంగంలో పోరాడుతోన్న ఒక మిత్ర దేశం' అని నెతన్యాహు అన్నారు.

అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడులకు పాల్పడింది. దీంతో ఇది యుద్ధానికి దారితీసింది. ఇప్పటివరకు టెల్‌అవీవ్ చేసిన ప్రతీకార దాడులకు గాజాలో వేలమంది ప్రాణాలు కోల్పోయారు. అనేక నగరాలు ధ్వంసమయ్యాయి. గాజా యుద్ధం ముగింపునకు ఇటీవల కీలక ముందడుగు పడింది. ట్రంప్ 20 పాయింట్లతో ప్రణాళికను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

### గాజా యుద్ధం ముగుస్తోందా?

గాజా యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక తొలి దశ అమలుపై హమాస్-ఇజ్రాయెల్ మధ్య పరోక్ష చర్చలు ఈజిప్టులో ప్రారంభమయ్యాయి. హమాస్ బృందానికి ఖలీల్ అల్ హయ్యా నేతృత్వం వహిస్తుండగా, ఇజ్రాయెల్ బృందానికి నెతన్యాహు సన్నిహితుడు రాన్ డెర్మర్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ చర్చల్లో కాల్పుల విరమణ, బందీలు, పాలస్తీనా ఖైదీల విడుదల, గాజానుంచి ఇజ్రాయెల్ దళాల పాక్షిక ఉపసంహరణ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చలు ఎర్ర సముద్ర తీరంలోని షర్మ్ ఎల్-షేక్ రిసార్టులో ప్రారంభమయ్యాయని ఈజిప్టు అధికారి ఒకరు తెలిపారు. అమెరికా పశ్చిమాసియా రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ కూడా చర్చల్లో పాల్గొనే అవకాశాలున్నాయి. మరోవైపు పాలస్తీనియన్లకు సంఘీభావంగా గాజా తీరానికి పడవల్లో వచ్చి అరెస్టయిన 171మంది ఆందోళనకారులను వారి స్వదేశాలకు ఇజ్రాయెల్ పంపించింది. ఇందులో పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్బర్గ్ కూడా ఉన్నారు.

### ఎందుకెప్పుడూ నెగెటివ్ ఆలోచిస్తావ్

తాను ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికలోని కొన్ని అంశాలకు హమాస్ సానుకూలంగా స్పందించడంతో ట్రంప్.. సోమవారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా హమాస్ స్పందనపై నెతన్యాహు నిరాశగా స్పందించడంతో "నువ్వు ఎప్పుడూ ఎందుకింత దారుణమైన నెగెటివిటీని కలిగి ఉంటావో అర్థం కావడం లేదు. ఇదొక విజయం. దీన్ని స్వాగతించు" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం.

### ఈ వారంలోనే అమల్లోకి తేవాలి

హమాస్, అరబ్, ముస్లిం దేశాలతో ఇజ్రాయెల్ చర్చలను సానుకూల అంశంగా ట్రంప్ అభివర్ణించారు. వీలైనంత త్వరగా చర్చలను ముగించి, ఈ వారంలోనే తొలి విడత శాంతి ఒప్పందాన్ని అమల్లోకి తేవాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ రేసులో..

# ముగ్గురు భారత క్రికెటర్లు







ప్రతిష్టాత్మక ఐసీసీ సెప్టెంబర్ నెల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు భారత క్రికెటర్లు నామినేట్ అయ్యారు. పురుషుల విభాగంలో అభిషేక్ శర్మ, కుల్దీప్ యాదవ్ ఉండగా, మహిళల విభాగంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన పోటీలో ఉంది. వీరితో పాటు జింబాబ్వే ఆటగాడు బ్రియన్ బెన్నెట్, పాకిస్తాన్ నుంచి సిద్రా అమీన్, దక్షిణాఫ్రికా నుంచి టాజ్‌మిన్ బ్రిట్స్‌లు తుది జాబితాలో ఉన్నారు.

**అభిషేక్ శర్మ**

సెప్టెంబర్ నెలలో అభిమానుల దృష్టిని ఆకర్షించిన వారిలో స్టార్ ఆటగాడు అభిషేక్ శర్మ ఒకడు. యుఏఈలో జరిగిన ఆసియా కప్ టోర్నమెంట్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా మెరిసిన అభిషేక్, టోర్నీ మొత్తంలో 314 పరుగులు చేశాడు. అతని సగటు 44.85 కాగా, స్ట్రైక్ రేట్ 200 ఉంది. ఈ టోర్నమెంట్‌లో అతని దూకుడైన బ్యాటింగ్ జట్టు విజయాల్లో కీలకంగా నిలిచింది. సూపర్ ఫోర్స్ దశ ముగిసే సమయానికి అతను ఐసీసీ పురుషుల టీ 20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో చరిత్రలోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు 931 సాధించాడు.

**కుల్దీప్ యాదవ్**

భారత స్పిన్ మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ కూడా ఆసియా కప్‌లో తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థుల్ని గజగజలాడించాడు. మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లలో 17 వికెట్లు తీశాడు. ఫైనల్లో పాకిస్తాన్‌పై 4/30, లీగ్ మ్యాచ్‌లో యుఏఈపై 4 వికెట్లతో చెలరేగాడు. 9.29 సగటు, 6.27 ఎకానమీతో బౌలింగ్ చేసి టోర్నీ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు.

**మహిళల విభాగంలో స్మృతి మంధాన**

మహిళల విభాగంలో భారత్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతంగా ఆడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 308 పరుగులు చేసి, సగటున 77, స్ట్రైక్ రేట్ 135.68తో చెలరేగింది. 58, 117, 125 స్కోర్లు నమోదు చేయడంతో పాటు, మూడో వన్డేలో కేవలం 50 బంతుల్లోనే సెంచరీ సాధించి, ఇండియా తరపున అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచింది.

ఐసీసీ వోటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులు ఇప్పుడు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. ఐసీసీ అధికారిక వెబ్‌సైట్‌లో అభిమానులు తమ ఓటు వేయవచ్చు.

## ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో రెండో టెస్ట్..

# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 144/7

**- అంతకు ముందు 135 పరుగులకే కుప్పకూలిన ఆసీస్**

ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొడుతున్న భారత అండర్-19 జట్టు తొలిసారి బ్యాటింగ్‌లో తడబాటుకు లోనైంది. మెక్‌కే వేదికగా ఇవాళ మంగళవారం మొదలైన రెండో టెస్ట్‌లో టాపార్డర్ విఫలం కావడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. వన్‌డౌన్‌లో వచ్చిన చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ (14 బంతుల్లో 20: 2 ఫోర్లు, సిక్స్) తన సహజ శైలిలో ధాటిగా ఆడినప్పటికీ, ఎక్కువ సేపు క్రీజ్లో నిలబడలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా ప్రమోషన్ పొందిన విహాన్ మల్హోత్రా కూడా (11) నిరాశపరిచాడు. మరో ఓపెనర్, కెప్టెన్ ఆయుశ్ మాత్రే (4) వైఫల్యాల పరంపర కొనసాగించాడు.

వేదాంత్ త్రివేది (25) నిలదొక్కుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. రాహుల్ కుమార్ (9), వికెట్‌కీపర్ హర్వంశ్ పంగాలియా (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఖిలన్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, ఆట ముగిసే సమయానికి కొంచెం ముందుగా ఔటయ్యాడు.

క్రీజులో హెనిల్ పటేల్ (22 నాటౌట్), దీపేశ్ దేవేంద్రన్ (6 నాటౌట్) ఉన్నారు.

బ్యాటింగ్‌లో విఫలమైనా టీమిండియాకు ఇప్పటికే 9 పరుగుల ఆధిక్యం లభించింది. అంతకుముందు భారత బౌలర్లు చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 135 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో ఖిలన్ పటేల్, హెనిల్ పటేల్ చెరో మూడు వికెట్లు తీశారు. ఉదవ్ మోహన్ 2, దీపేష్ దేవేంద్రన్ 1వికెట్ తీశారు.




కాగా, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత అండర్ 19 జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. తొలుత జరిగిన వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్.. టెస్ట్ సిరీస్‌లోనూ 1-0 ఆధిక్యంలో కొనసాగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న రెండో టెస్టును కూడా గెలిస్తే ఆస్ట్రేలియాను వారి సొంత దేశంలో రెండు ఫార్మాట్లలోనూ క్వీన్ స్వీప్ చేసినట్లవుతుంది.

# టీమిండియాతో సిరీస్.. కెప్టెన్‌గా మార్ష్

**- వన్డేలు, టీ20లకు ఆస్ట్రేలియా జట్ల ప్రకటన**



టీమిండియాతో సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. టీమ్ ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా ఇరు జట్లు మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనున్నాయి. టీ20 మ్యాచ్‌లు అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి టీమ్ ఇండియా జట్లును ఇదివరకే బీసీసీఐ ప్రకటించింది. తాజాగా తమ వన్డే, టీ20 జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బ్రాట్లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కానెల్లీ, బెన్ ద్వార్షయిస్, నాథన్ ఎల్లిస్, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్షా, మ్యాట్ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా

టీ 20 జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబోట్, జేవియర్ బ్రాట్లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, మిచెల్ ఓవెన్, మ్యాట్ షార్ట్, మార్కస్ స్టొయినిస్, ఆడం జంపా

గాయం వల్ల పాట్ కమిన్స్ ఈ సిరీస్‌లో ఆడటం లేదు. ఇటీవల నెట్స్‌లో గాయపడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా అందుబాటులో లేదు. అతడు బిగ్ బాష్ లీగ్ తో పునరాగమనం చేసే అవకాశం ఉంది. అలాగే ఆస్ట్రేలియా 2023 వరల్డ్ కప్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన లబుషేన్‌ను జట్టు నుంచి తప్పించారు. అతడు ఫామ్‌లో లేకపోవడమే దీనికి కారణం.

## రోహిత్, కోహ్లి..

## వన్డే వరల్డ్‌కప్‌లో ఆడాలి





టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అభిప్రాయపడ్డాడు. లేకపోతే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పెద్ద తప్పు చేసినట్లే అవుతుందన్నాడు. అలాగే గౌతమ్ గంభీర్ కోచ్‌గా వచ్చినప్పటి నుంచే జట్టుకు సీనియర్ ఆటగాళ్లు దూరమవుతున్నారన్నాడు. తన నిర్ణయాలకు అడ్డు లేకుండా ఉండటం కోసమే గౌతమ్ గంభీర్.. అశ్విన్, రోహిత్, విరాట్‌లను జట్టులో లేకుండా చేశాడని మనోజ్ తివారీ సంచలన ఆరోపణలు చేశాడు.

గత సంవత్సరం భారత్, ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. అలాగే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి.. ఈ ఏడాది మే లో ఒకరి తర్వాత మరొకరు కొన్ని రోజుల వ్యవధిలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. వీరిద్దరూ ఇంతకుముందే టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం వన్డే క్రికెట్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఒకవేళ జట్టులో సీనియర్ ఆటగాళ్లయిన అశ్విన్, రోహిత్, విరాట్ కోహ్లి ఉంటే. కోచ్‌గా గౌతమ్ గంభీర్ తీసుకున్న ఏదైనా నిర్ణయాన్ని తమకు నచ్చకుంటే వారు ప్రశ్నించే అవకాశం ఉంది. వారు లేకుంటే ఈ సమస్యే రాదు. గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా వచ్చినప్పటినుంచి చాలా వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇది భారత క్రికెట్‌కు అంత మంచిది కాదు. గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాతే అశ్విన్, రోహిత్, విరాట్ రిటైర్మెంట్లు ప్రకటించారు. ఊహించనివిధంగా పలువురు ఆటగాళ్లు స్క్వాడ్లోకి, తర్వాత నేరుగా తుది జట్టులోకి వస్తున్నారు' అని మనోజ్ తివారీ ఆరోపించాడు. రోహిత్, విరాట్ కోహ్లి జట్టు కోసం ఎంతో చేశారు. కానీ ప్రస్తుతం వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒకవేళ వారిద్దరినీ వన్డే వరల్డ్ కప్ 2027లో కోచ్ గౌతమ్ గంభీర్ ఆడించకుంటే... అది పెద్ద తప్పిదమే అవుతుంది. తమ గౌరవానికి భంగం కలుగుతోందని భావిస్తే రోహిత్, విరాట్.. డ్రెస్సింగ్ రూంలో ఉండటానికి ఇష్టపడరు. బహుశా వారు రిటైర్ కావొచ్చు. కానీ అలా జరగొద్దని, వారు ఇంకా ఆడాలని నేను కోరుకుంటున్నా. గౌతమ్ గంభీర్ కూడా ఈ విషయంలో వెనకడుగు వేస్తాడు. ఎందుకంటే వైట్ బాల్ క్రికెట్లో రో-కో అద్భుతమైన ఆటగాళ్లు అని మనోజ్ తివారీ విశ్లేషించాడు.

## ఆసియా కప్ ఫైనల్‌లో విన్నింగ్ షాట్..

## సోదరికి స్కూటీ బహుమతి




ఇటీవల జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో విన్నింగ్ షాట్ కొట్టిన రింకూ సింగ్... తన సోదరి నేహాకు స్కూటీని బహుమతిగా ఇచ్చాడు. అతడు ఆసియా కప్ లో రింకూ.. ఒకే ఒక మ్యాచ్.. ఒకే ఒక బంతిని ఆడాడు. ఆ బంతినే బౌండరీకి తరలించిన విషయం తెలిసిందే. ఆసియా కప్ విక్టరీ తర్వాత కొన్ని రోజులకు అతడు తన సోదరికి దాదాపు రూ. లక్ష విలువైన స్కూటీని బహుమతిగా అందించాడు. ఈ విషయాన్ని అతడి సోదరి నేహా ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ఫొటోలను తన ఫాలోయర్లతో పంచుకుంది. అలాగే ఆ పోస్టు 'థాంక్యూ రింకూ భయ్యా' అని క్యాప్షన్ ఇచ్చింది..

రింకూ సింగ్ నవంబర్ 2024లో అలీఘడ్లో మూడంతస్తుల లగ్జరీ ఇంటిని కొనుగోలు చేశాడు. దాని విలువ సుమారు 3.5 కోట్లు. ఆ ఇంటికి వీణా ప్యాలస్ అని తన తల్లి పేరు పెట్టాడు. అప్పట్లో వరుసగా అయిదు సిక్స్ తో ఫేమస్ అయిన రింకూ సింగ్.. ఇటీవల ఆసియా కప్ విన్నింగ్ షాట్ కొట్టి మరోసారి వార్తల్లో నిలిచాడు.



## ఆ సర్‌ప్రైజ్ కాదు.. వేరే ఉంటుంది

ప్రస్తుతం ఆడియన్స్ అవైటెడ్‌గా చూస్తున్న పాన్ ఇండియా రీ రిలీజ్ చిత్రమే బాహుబలి ది ఎపిక్. ప్రభాస్, ఎస్ఎస్ రాజమౌళి కలయికలో వచ్చిన సినిమా భారతదేశ సినిమా రూపు రేఖలు మార్చేసింది. రెండు పార్టులు కలిపి రానున్న చిత్రానికి చివరలో పార్ట్-3 లీడ్ సర్‌ప్రైజ్ ఉండొచ్చని కొన్ని రోజులుగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే అలాంటి సర్‌ప్రైజ్ ఏమీలేదని.. ఏదోక సర్‌ప్రైజ్ అయితే ఉండొచ్చున్నట్టు హింట్ ఇచ్చారు నిర్మాత శోభు యార్లగడ్డ. సో, పార్ట్-3 కాదు కానీ మరో సర్‌ప్రైజ్ ఈ భారీ రీ రిలీజ్‌లో మనం ఆశించవచ్చు. ఈ చిత్రంలో బాహుబలి రోల్‌కు ప్రభాస్ తప్పితే మరో ఏ హీరో సెట్ కాడు అనే రీతిలో డార్లింగ్ ఇమిడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఎప్పటినుంచో.. బాహుబలి రోల్‌కి మొదటి ఛాయిస్ ప్రభాస్ కాదు.. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ అని రాజమౌళి అభిప్రాయంగా పలు రూమర్స్ ఇప్పటికీ ఉన్నాయి. అయితే వీటిపైనా నిర్మాత లేటెస్ట్‌గా క్లారిటీ ఇచ్చేశారు. తమకి బాహుబలి అంటే ప్రభాస్ మాత్రమేనని, తాము హృతిక్‌నే కాదు మరే ఇతర హీరోలని సంప్రదించింది లేదని తేల్చేసారు. సో బాహుబలి అంటే వన్ అండ్ ఓన్లీ హీరో ప్రభాస్ మాత్రమేనని అనుకోక తప్పదు.

## కమల్.. రజనీ.. ప్రాజెక్టులో లేను



అగ్ర హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ చేయనున్నట్టు వస్తోన్న కథనాలపై తాజాగా ఆయన స్పష్టత నిచ్చారు. తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. "ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్టులో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శ కత్వంమీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీ కాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేను. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేను" అని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్ హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. "ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులూ అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుంది" అని స్పష్టంచేశారు.

## శర్వా.. భోగికి రెడీ



హీరో శర్వానంద్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'భోగి'. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే, రెండు ప్రధాన షెడ్యూల్స్ పూర్తి చేశాక, కొన్ని కీలక సన్నివేశాల కోసం భారీసెట్‌ను నిర్మించారు. దీనికోసం మేకర్స్ భారీ ఖర్చు చేశారు. కానీ, కొన్ని కారణాలవల్ల షూటింగ్ ఆలస్యమైంది. దీంతో ఈ చిత్ర షూటింగ్ మళ్లీ ఎప్పుడు మొదలవుతుందా? అని అందరూ ఆసక్తిగా చూశారు. కాగా, ఈ వారంనుంచి ఈ చిత్ర షూటింగ్ మళ్లీ పునఃప్రారంభం కానుంది. శర్వానంద్ ఈ సినిమాకి బల్క్ డేట్లు కేటాయించగా, త్వరలోనే సెట్స్‌లో చేరనున్నాడు. ఈ చిత్ర షూటింగ్‌ను జనవరి 2026నాటికి ఎలాగైనా పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 సమ్మర్ కానుకగా రిలీజ్‌చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్న సినిమాను కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు

## కాంతారాను మించి.. చాప్టర్-1

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1'. దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. "కాంతార చాప్టర్-1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారు" అని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. "మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాననని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం" అని తెలిపారు.

## దీపికకు త్రిప్తి ఇండైరెక్ట్ సపోర్ట్

వరుస ప్రాజెక్టుల నుంచి దీపికా పదుకొణెను తొలగించడం ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆమెపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇక ప్రభాస్-సందీప్ వంగా కాంబోలో రానున్న 'స్పిరిట్'లో మొదట దీపికను అనుకొని అనంతరం ఆమె స్థానంలోకి త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలు వచ్చాయి. తాజాగా వీటికి త్రిప్తి చెక్ పెట్టారు. సోషల్ మీడియాలో ఒక యూజర్ దీపిక అంకితభావాన్ని తెలుపుతూ ఓ పోస్ట్ పెట్టారు. 'రామ్ లీల'లో ఆమె ఓ పాట కోసం ఎంతో కష్టపడ్డారని 30 కేజీల బరువున్న లెహెంగా ధరించి డ్యాన్స్ చేశారని ఆ యూజర్ రాసుకొచ్చారు. తన కాలికి రక్తం వస్తున్నప్పటికీ ఆమె ఆపకుండా నృత్యం చేశారని తెలిపారు. ఈ పోస్టును త్రిప్తి లైక్ చేశారు. దీంతో దీపికకు త్రిప్తి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందంటూ అభిమానులు పోస్టు పెడుతున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ వంగా దర్శ కత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి కాగా, సినిమాకు సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొదట ఇందులో దీపికను తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. తర్వాత ఆమెస్థానంలో త్రిప్తి ఈ ప్రాజెక్టలో భాగమయ్యారు.



## పోలీస్ విచారణకు శిల్ప



ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్లమేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటలపాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్టు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు కథనాలు వస్తున్నాయి. ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా? లేదా? ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా? అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా శిల్పాను విచారించినట్టు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయిలాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చే వరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

## కార్తికేయ.. అందుకే చేయలేదు



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. మరి, సినిమాలో అల్లరి నరేశ్ నటిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి! ఎందుకంటారా..? ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయం ఉండటం వల్ల నరేశ్ సినిమాని తిరస్కరించారట. 2014 అక్టోబరు 14న విడుదలైన ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా సబ్జెక్టులకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.